


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 10 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 135 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 10 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 135 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సిఎం, డిప్యూటి సిఎంలకు రాఖీలు కట్టిన మంత్రులు



# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
### జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
### ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు9: సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల్లో ఇందిరా





# తెలంగాణలో ఎన్‌టిపిసి 80వేల కోట్ల పెట్టుబడి

### ఫ్లోటింగ్ సోలార్ ద్వారా 6,700 మెగావాట్ల ఉత్పత్తి



హైదరాబాద్,ఆగష్టు 9:
తెలంగాణకు ఎన్‌టిపిసిపెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని

# ఆర్టీసీ నిర్వహణ నిమిత్తమే చార్జీల పెంపు

### పండుగ తర్వాత చార్జీలు యథాతథం : ఆర్టీసీ యాజమాన్యం

హైదరాబాద్,ఆగస్టు9:
రాఖీ పండుగకు చార్జీలు పెంచడంపై ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్టీసీ నిర్వహన కారణంగా కొంత చార్జీలు పెంచినట్టు తెలిపింది. పండుగ తరువాత రేట్లు యథాయథంగా ఉంటాయని వెల్లడించింది. ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సుల్లో చార్జీలు పెంచినట్లు వెల్లడించింది. ఆ తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు లేకున్నా బస్సులను వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని,



# రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

### కవ్విట్ బిజెపి నినాదంతో ముందుకు వెళ్లాల్సిందే
### గాంధీభవనలో క్వింట్‌ఇండియా కార్యక్రమంలో పిసిసి చీఫ్

హైదరాబాద్,ఆగస్టు9:
రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి



## భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

- చెరువులను తలపిస్తున్న రహదారులు
- నిండుకుండలా హిమాయత్‌సాగర్
- 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల
- తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్..
- మరో 4 రోజులు భారీ వర్షాలు



# హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

### కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఆగస్టు9: బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు.



# భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

హైదరాబాద్,ఆగస్టు9: కనీవినీ ఎరగని వర్షం. ఈ మధ్యకాలంలో ఇలాంటి వర్షాన్ని మేము చూడలేదని ప్రజలు చెబుతున్నారు. దాదాపు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన వర్షం... ఆ తర్వాత తీవ్ర రూపం దాల్చింది. కేవలం రెండు గంటల్లో నగర వ్యాప్తంగా సగటున 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దీంతో ఉద్యోగాలు, ఇతరత్రా పనులపై బయటకు వెళ్లినవారికి మొన్నటి రాత్రి కాళ రాత్రి అనే చెప్పాలి. రోడ్డుపై ప్రయాణించిన వారికి పట్టపగలే చుక్కలు కనిపించాయి. గత రెండు మూడేళ్లలో ఈ రేంజ్ వర్షం పడలేదని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో క్లౌడ్ బరస్ట్ కావడంతో ఒక్కసారి వర్షం పడింది. ఇక రాజధానిలో నాలాల కెపాసిటీ 2 సెంటిమీటర్ల వర్షం వరకు తట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఎక్స్ పాండ్ చేయలేదు. ఒక మొన్న గురువారం ఒక్కసారిగా అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లన్ని నదులను తలపించాయి. ముఖ్యంగా ఆమీర్ పేట మెట్రో కింద బస్సులు మునిగిపోయేంత నీళ్లు చేరాయి. ఒక్క ఆమీర్ పేట మాత్రమే కాదు.. యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్, మలక్ పేట, కందికల్ గేట్, రాజన్నబావి, హైటెక్ సిటీ, ఛత్రినాక, అంబర్ పేట, గాంధీ నగర్, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఇక బయటకు వాహనాలపై వెళ్లిన టూ వీలర్స్ వాళ్లకు చుక్కలు కనిపించాయనే చెప్పాలి. చాలా మంది బండ్ల సైలెన్సర్ లోకి నీళ్లు చేరడంతో బండి ముందుకు పోలేని పరిస్థితులు నెలకున్నాయి. దీంతో కొంత మంది బండ్లను అక్కడే ఒదలేసి ఆటోలను, క్యాబ్ లను ఆశ్రయించి బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరారు. సాధారణ రోజుల్లో ఇంటికి చేరుకోవడానికి పట్టే సమయం కన్నా.. మూడు నాలుగు గంటలు సమయం ఎక్కువే పట్టింది. నిన్న కూడా హైదరాబాద్ లో సరూర్ నగర్ లోని విరాట్ నగర్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అటు సంతోష్ నగర్ లోని ఖలేందర్ నగర్ లో 6.3 సె.మీ వర్షపాతం నమోదు అయింది. ఎల్బీ నగర్, చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ, బేగం బజార్ ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల నుంచి 4.5 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. ఇక రాబోయే 4 రోజుల్లో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడబోతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుసున్నాయి. వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించింది. వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అటు కృష్ణ నగర్ వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మంత్రులు. యూసుఫ్ గూడా సర్కిల్ లోనీ కృష్ణా నగర్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి. భారీ వర్షం వచ్చినప్పుడు తమ ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని మంత్రుల దృష్టికి తీసుకొచ్చిన స్థానికులు. ఓ బాధితుడు మంత్రి వివేక్ కాళ్ళు పట్టుకుని తమను ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు. నాలాలు పునః నిర్మాణం ,అభివృద్ధి పనులు, డ్రైనేజీ లో సిల్ట్ తొలగింపు పనులు పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయని స్థానికులకు తెలిపారు మంత్రులు. పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్థానికులు సహకరించాలనీ కోరారు మంత్రులు.భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల వలన మూసీ నదికి వరద పోటెత్తుతుంది. మరోవైపు మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్ జంట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్ లో అంతకంతకు నీటి మట్టం పెరుగుతుంది. జలాశయాల్లో నీటిమట్టం పెరగడంతో అప్రమత్తమైన అధికారులు నిన్న నాలుగు గేట్లు ఒక ఫీట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఐదో గేట్ కూడా ఎత్తి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళ్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుంచి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ, కిస్మత్‌పూర్ బుద్వేల్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావొద్దని పోలీసులు సూచిస్తున్నారు.దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. చాలా యేళ్ల తర్వాత హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ కు చేరుకుంది. అటు మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అటు హిమాయత్ సాగర్, మూసీ, ట్యాంక్ బండ్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారీ వర్షాలు పడితే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు అనాల్సిందే.

# రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్ర ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీ-ష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్య్ర కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### ఆర్టీసీ నిర్వహణ నిమిత్తమే

# చార్జీల పెంపు

ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని వెల్లడించింది. 'సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతికైనా రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం రాఖీ పండుగకు నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11వ తేదీ వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ప్రకారం స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను రాఖీ పండుగ సందర్భంగా సంస్థ సవరించింది. రాఖీ పౌర్ణమికి ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సూచిస్తోంది. ఆర్టీసీ సిబ్బంది ఎంతో అనుభవజ్ఞులని, సొంతూళ్లకు వెళ్లే వారు తమ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతూ.. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.' అని తెలిపింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో రాఖీ పండుగ ప్రయాణికుల రద్దీ నెలకొంది. సికింద్రాబాద్ జేబీఎస్, ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్టాండ్లలో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు.

# తెలంగాణలో ఎన్‌టిపిసి 80వేల కోట్ల పెట్టుబడి

పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఎ÷-లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## సిఎం, డిప్యూటి సిఎంలకు రాఖీలు కట్టిన మంత్రులు

హైదరాబాద్,ఆగష్టు 9 : రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా మంత్రులు రాఖీలు కట్టారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ నేతలు తదితరులు సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులకు మంత్రి సీతక్క రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

### ప్రభుత్వ భవనాలపై

# సోలార్ పవర్ ప్లాంట్స్

సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## సోదరీ సోదరిమణులకు మోదీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు9 రాఖీ పండుగ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ పండుగ సోదరీ-సోదరుల మధ్య ప్రేమను మరింత పెంచుతుందని గుర్తు చేశారు. అలాగే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సోదరీ-సోదరుల మధ్య ప్రేమ, నమ్మకం, రక్షణ వంటి అవినాభావ బంధాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఉత్సాహం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ పండుగ సోదరీమణుల రక్షణ స్ఫూర్తిని మరింత బలపరుస్తుందని ఆయన ఆశించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారు కూడా ఈ సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఈ పండుగ రాఖీ దారం పవిత్రతకు చిహ్నం మాత్రమే కాదు, సోదరీమణుల గౌరవం, భద్రత, ఆనందం, శ్రేయస్సుకు నిబద్ధత కూడా అని గుర్తు చేశారు. ఈ పండుగ మనలో రక్షణ స్ఫూర్తిని బలపరచాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇదే రోజున, మన దేశ చరిత్రలో మరో ముఖ్యమైన సంఘటన కూడా జరిగింది. అదే క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన రోజు. నేడు 83వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ గారు ఆ ఉద్యమంలో పాల్గొన్న ధైర్యవంతులకు నివాళులు అర్పించారు. బాపు గారి స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరులందరినీ మనం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటామని గుర్తు చేశారు. ఆ ఉద్యమం అనేక మంది ప్రజలను స్వేచ్ఛ కోసం ఏకం చేసిందని, మన స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు. ఆ ధీరుల త్యాగం వల్లే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో కుండపోత వర్షాలు

## గోడకూలిన ఘటనలో ఏడురుగు మృతి

న్యూఢిల్లీ,ఆగస్ట్9: దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. జైత్‌పూర్‌లో శనివారం ఉదయం గోడ కూలిపోవడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కొంతమంది శిథిలాల కింద చిక్కుకున్నారు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. రంగంలోకి దిగిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలకు గోడకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. హస్తినలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు-తెలుస్తోంది. ఢిల్లీలోని హరినగర్ లో ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మందిని రక్షించారు, తీవ్రంగా గాయపడ్డ నలుగురుని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీగా కురిసిన వర్షం కారణంగా హరి నగర్‌లోని జైత్‌పూర్ ప్రాంతంలో గోడ కూలిపోవడంతో, పాత ఆలయం పక్కనే ఉన్న జగ్గీలలో నివసిస్తున్న వాళ్లు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జగ్గీలను ఖాళీ చేయించామని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ ఐశ్వర్య శర్మ తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యను ప్రారంభించాయి. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబినా (25), డాలీ (25), రుక్సానా (6) హసీనా (7) గా గుర్తించారు. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయి ఇద్దరు మృతి చెందిన ఘటన జరిగిన పది రోజుల తర్వాత ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. ఢిల్లీ ఇవాళ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వర్షాల కారణంగా దేశ రాజధానిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, శనివారం ఉదయం 8.30 గంటల వరకు సఫ్దర్‌జంగ్‌లోని ఢిల్లీ ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 78.7 మి.మీ., ప్రగతి మైదాన్‌లో 100 మి.మీ., లోధి రోడ్‌లో 80 మి.మీ., పూసాలో 69 మి.మీ., పాలంలో 31.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అటు-, యమునా నది నీటి మట్టం కూడా ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లకు చేరుకుంది. ఓల్డ్ రైల్వే వంతెన దగ్గర ఉదయం 9 గంటలకు నీటి మట్టం 204.40 మీటర్లు ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## ఆర్టీసీలో నోటిఫికేషన్

హైదరాబాద్,ఆగస్టు9: తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కాలేజీలో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించింది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సూచనలు చేసింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే కోర్సులు. ఇక మెకానిక్ (మోటర్ వెహికల్), పెయింట్ కోర్సులు రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. వెల్డర్, పెయింటర్ కోర్సులకు ఎనిమిదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సులకు ఏడాదికి రూ.16,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు పరీక్షల ఫలితాలు మరో రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. తొలుత ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల చేయనున్నారు. అనంతరం 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేస్తారు. అలాగే స్టాఫ్ నర్సు పోస్టుల మెరిట్ జాబితా కూడా విడుదల చేసి, 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు వైద్య నియామక బోర్డు ఏర్పాట్లు చేస్తుంది.

# యాంటీ ర్యాగింగ్ వీక్ పెట్టాల్సిందే

## మెడికల్ కళాశాలలకు ఎన్ఎంసీ ఆదేశాలు

హైదరాబాద్,ఆగస్టు9: దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఆగస్టు 12 నుంచి ఆగస్టు 18 వరకు యాంటీ ర్యాగింగ్ వీక్‌ను పాటించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తన పరిధిలోని అన్ని మెడికల్ కాలేజీలను కోరుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆగస్టు 12వ తేదీని యాంటీ ర్యాగింగ్ డేగా అన్ని మెడికల్ కాలేజీల్లో సెలబ్రేట్ చేసుకోవాలని పేర్కొంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. యూజీసీ నిర్దేశించిన యాంటీ-ర్యాగింగ్ ఫ్రేమ్‌వర్క్ అమలులో భాగంగా దీనిని పాటించాలని తన నోటీసులో పేర్కొంది. ఈ నిబంధనలు తప్పనిసరని స్పష్టం చేసింది. అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఈ నిబంధనలలో పేర్కొన్న పర్యవేక్షణ విధానాలుతో సహా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కూడా పేర్కొంది. యాంటీ-ర్యాగింగ్ వీక్ సందర్భంగా మెడికల్ కాలేజీల్లో పలు కార్యకలాపాలను నిర్వహించాలని యూజీసీ వివరించింది. ఈ సందర్భంగా యాంటీ-ర్యాగింగ్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, నినాదాలు రాయడం, వ్యాస రచన, పోస్టర్ తయారీ, ఫోటోగ్రఫీ పోటీలు, వీధి నాటకాలు, యాంటీ-ర్యాగింగ్ ఇతివృత్తాలపై డిబేట్స్ వంటి కార్యకలాపాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని సూచించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేసి, వారిని భాగస్వాములను చేయాలని తెలిపింది. డిజిటల్ పోస్టర్లు, షార్ట్ వీడియోలు, యాంటీ-ర్యాగింగ్ సందేశాలను హైలైట్ చేసే రీల్స్‌పై దృష్టి సారించేలా నేషనల్ కాంటెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కాలేజీలు, యూనివర్సిటీలు కృషి చేయాలని యూజీసీ ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు యాంటీ-ర్యాగింగ్ పోర్టల్ అందుబాటులో ఉన్నాయి. విద్యా సంస్థలు డిజిటల్ ప్రచారం కూడా చేయవచ్చు. ర్యాగింగ్ వ్యతిరేక సందేశాలను ప్రోత్సహించే సంస్థల నుంచి వీడియో సందేశాలను వినియోగించవచ్చని వివరించింది. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సెల్ఫీ కార్నర్‌ల వంటి సృజనాత్మక మార్గాలు వంటి అవగాహన కార్యకలాపాలను క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని సూచించింది. ఆఫ్‌లైన్ కార్యకలాపాలతో పాటు విద్యార్థులు, అధ్యాపకుల కోసం విద్యా సంస్థలు యాంటీ-ర్యాగింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న షార్ట్ మువీలు, అవగాహన వీడియోలను ప్రదర్శించాలని సంస్థలకు సూచించింది.



# పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం**
**ప్రతి గ్రామానికి పక్కా రహదారుల నిర్మించేదిశగా ప్రణాళిక**
**రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయి**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**2.50కిలోమీటర్ల నన్యాతండా-బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /సుజాతనగర్ /9 ఆగస్టు /అక్షరం న్యూస్ :**
గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతిరాజ్ రోడ్ల శాఖ రూ.1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పంచాయతి రాజ్ శాఖా నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్ల, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందని హెచ్చరించారు. శంఖుస్థాపనికు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులుఎం ఎస్ రాజ్ ఠాకూర్ హైదరాబాద్ నివాసంలో, రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే కు రాఖీ కట్టారు.
.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి రాఖీ కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్నేహపూర్వక వాతావరణంలో భోజనం చేశారు. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కను సన్మానించారు.

## 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 9 ఆగస్టు / అక్షరం న్యూస్ :**
14వ తేదీన కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసి లో రజాక్ పర్యటిస్తూ కార్మికులతో కలిసి మాట్లాడారు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈనెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి,భీముడు,పోశం శ్రీనివాస్, కొమురయ్య భరత్ సీతారామరాజు వసంత కుమార్ నాగమోహన్ దుర్గా సింగ్, రవీంద్ర రావు,లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ వేడుకలు.

**యువతే ఒక శక్తి, యువతే దేశ భవిష్యత్తు.**
**యువత కొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో ముందుకు సాగాలి.**
**యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు – బుడిగె శ్రీకాంత్**



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు.09/అక్షరం న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా, సమ సమాజ స్థాపనకు నిత్యం కృషి చేసిన సమత, ఐక్యత మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి యువజన కాంగ్రెస్ నాయకురాలు రాఖీ కట్టారు .ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూబీ మన దేశంలోనే యువత నాయకత్వం వహిస్తున్న, అత్యంత బలమైన ఆర్గనైజేషన్ గా యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉందనీ, యూత్ కాంగ్రెస్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా, సబ్బండ వర్గాల యువత దేశం నలుమూలల నుండి కోట్లాదిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించిందనీ కొనియాడారు. యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదనీ యువతతోనే ఏదైనా సాధ్యమవుతుందని, ఈ దేశ దశ దిశను మార్చేది యువతే నన్న గట్టి సంకల్పంతో యువతలో ఉత్సాహాన్ని నింపుతూ, యువతలో మరింత రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడం కోసం రాహుల్ గాంధీ ఏనలేని కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరి ఆశీర్వాదాలతో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ పింగిలి రాకేష్, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండలం ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి వెంకటేష్, యువజన నాయకులు పాతకాల ప్రవీణ్, సురేష్, జావిద్, సతీష్, బషీర్, వెంకటేష్, అశోక్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మఠం సభ్యులు.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 9 ఆగస్టు / అక్షరం న్యూస్ : కొత్తగూడెం**
భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బ్రహ్మ కుమారి మటం, భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, శేషగిరిభవన్లో శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేనికి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు బ్రహ్మకుమారి మటం సభ్యులు, మహిళాసమాఖ్య కార్యకర్తలు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం, యువతకు అందించడం మనందరి బాధ్యత. సోదరులు సోదరీమణుల రక్షణకే కాక, సమాజం మొత్తానికి రక్షకులుగా నివాలన్నారు. తనకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మటం సభ్యులకు, మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ముఖ్యమంత్రిని కలిసిన ఎన్టీపీసీ బృందం...

**రూ.80,000 కోట్లు పెట్టుబడికి సిద్ధం**
**రిజర్వాయర్లు గోదావరిపై ఫ్లోటింగ్ పవర్ స్టేషన్ ల నిర్మాణం**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
నీటిలో (ఫ్లోటింగ్ సోలార్)తేలియాడే సౌర ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం 6,700 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఎన్టీపీసీ బృందం గుర్తించింది. ఈ మేరకు శనివారం ఎన్టీపీసీ లిమిటెడ్ ప్రతినిధి బృందం శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని కలిసి, రాష్ట్ర పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేసింది.
ఎన్టిపిసి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గుర్దీప్ సింగ్ సహా ప్రతినిధి బృందం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి సౌర , పవన విద్యుత్ ప్రాజెక్టులలో దాదాపు రూ.80,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ఆసక్తిని వ్యక్తం చేసింది.
తేలియాడే సౌర ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం 6,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందని బృందం గుర్తించింది. వారి పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టిపిసి బృందానికి హామీ ఇచ్చారు. రామగుండం ఎన్టిపిసి లో ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ ఉత్పత్తి చేస్తుంది. మరో 40 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ నిర్మాణం లో ఉంది. రామగుండం ఎన్టిపిసి రిజర్వాయర్లో దేశంలోనే అతిపెద్ద ఫ్లూటింగ్ సోలార్ పవర్ స్టేషన్ ఉండగా తెలంగాణలో గోదావరి నది మరిన్ని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ఎన్ టి పి సి యోచిస్తుంది.



శ్రీపాద ఎల్లపల్లి ప్రాజెక్టుతో సహా మరిన్ని రిజర్వాయర్లలో ఎన్టిపిసి ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

## మెందు రాజమల్లుకు ఘనంగా సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 9 ఆగస్టు / అక్షరం న్యూస్ : బూడిద గడ్డ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గీతాంజలి స్కూల్ లో మార్కండేయ పూజలు ఘనంగా చేయటం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంఘం నేతల తో పాటు కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు గారి దంపతులకు తో పాటు పిసికింది శ్రీనివాస్ దంపతులు కూడా హాజరయ పూజలో పాల్గొన్నారు, పూజ అయిన తర్వాత కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు గారి దంపతులకు ఘనంగా పద్మశాలి సంఘం నేతలు పుష్పమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,మాజీ కౌన్సిలర్ కనుకు%శీ%ట్ల కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిక్యాల సమ్మయ్య , మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి పల్నాటి ప్రశాంత్, మామిడి కనక రాజయ్య , తుమ్మ నరసయ్య, జాగిరపు మల్లేష్ , రాపల్లి రాజమౌళి,ఇంజపురి రాజేశ్వరరావు,దూడం సుధాకర్,పసుపునూటి ప్రభాకర్, తుమ్మ శ్రీనివాస్,ఇంజపూరి శివ ఎస్. సుజాత, కొత్తగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇమంది ఉదయ్. మాటేంటి అశోక్ . ఎల్ఐసి కొండయ్య ,గుడ్ల. శ్రీనివాస్. సాహిరి రంజిత్ మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



# నిరంతర విద్యుత్ వినియోగదారులకు సరఫరా చేయాలి

### ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ టి మధుసూదన్

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 09 అక్షరం న్యూస్**

ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉండకుండా చూడాలని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ టీ.మధుసూదన్ మరియు సిఈ.ఆపరేషన్ బి.అశోక్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని విద్యుత్ అధికారులతో, డిపార్ట్మెంట్ జయశంకర్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమీక్షలో క్షేత్ర స్థాయి అధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంత్రా విద్యుత్ సరఫరా చేయాలనీ మరియు ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే పరిస్కారం చేయాలనీ కోరినారు అలాగే ప్రస్తుత వర్షా కాలంలో కరెంటు తో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తెలిపినారు సిబ్బంది గ్రామాలలో కి వెళ్లి పల్లెభాట పొలంబాట పట్నం బాట నిర్వహించి ప్రజలకు విద్యుత్ ప్రమాదల విషయంలో అవగాహనా చెయ్యాలని ఆదేశించారు మరియు ప్రమాదాలు ఎలక్ట్రికల్ ఆక్సిడెంట్ జరగకుండా చూడాలని చూసించారు మరియు రైతులకు వ్యవసాయ కనెక్షన్ త్వరత గతినా ఇవ్వాలని ఆదేశించారు ప్రమాదకరంగా వున్న లైన్లో లోపాలు పొట్టి పోల్స్ లూస్ లైన్స్ వంగిన పోల్స్ ఎత్తు తక్కువ వున్నా ట్రాన్స్ఫార్మర్ గద్దె లను గుర్తించి సరిచేయాలనీ ఆదేశించారు ఈ సమావేశం లో జిల్లా ఎస్ఈ గంగాధర్ పెద్దపల్లి డిఈ. డి తిరుపతి మంథని డిఈ. ప్రభాకర్ ఎస్ఏఓ. శ్రీనివాస్ ఏఓ లక్పతి ఏడిఈ.ఏఎస్ ఏఏఓ. మరియు సబ్ ఇంజనీర్స్ పాల్గున్నారు.



# జిల్లాలోని ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**
**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**
**కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పోలీస్ అధికారులు,ఆదివాసీ నాయకులు, స్థానికులతో భారీ ర్యాలీ నిర్వహణ**

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**











భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 9 ఆగష్టు / అక్షరం న్యూస్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఈ ర్యాలీ నందు పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశార. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరఫున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం,పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను,పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో మరియు చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది,ఆదీవాసీ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు

**ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి**
**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి**
**సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
**రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 9 ఆగష్టు /అక్షరం న్యూస్ :**
హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నంగార భేరి లంబాడి హక్కుల పోరాట సమితి - ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరణ చేసి న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్**

ఈరోజు స్థానిక చుంచుపల్లి తండాలో లో జరిగిన ప్రపంచ గిరిజన ఆదీవాసి దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు గార్లు జెండా ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల చరిత్రను చెరిపేయొద్దని ప్రకృతిని ఆరాధించే ఆదివాసీలు.. భాష, మతం, సంస్కృతిని ఏర్పరచుకొని ప్రత్యేకత కలిగి ఉన్నారని. సమాజానికి దూరంగా జీవిస్తున్న గిరిజన తెగల ఉనికి లేకుండా చేసే కుట్రలో భాగంగా ఏజెన్సీలో ఖనిజ సంపదను దోచుకొని కేంద్ర ప్రభుత్వ చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చాలని.
ఏజెన్సీలో 100% ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీచేయాలని.గిరిజనుల సంస్కృతీ, సాంప్రదాయాలను పరిరక్షించి, ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ వేడుకలను నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన చట్టాలను పటిష్ఠంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపురెడ్డి వీరబాబు గారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కున్సోత్ కిషన్ నాయక్, కోశాధికారి భాస్కర్ పవార్, పవన్,సురేష్,బాబు నాయక్ హునా బాయి, బుజ్జి బాయి, బిక్షపతి, గోపి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు



## పోరాట యోధుడు కొమరంభీం..

**భీం పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు ఆదివాసీలు ఉద్యమించాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /9 ఆగష్టు /అక్షరం న్యూస్ : కొత్తగూడెం :**
ఆదివాసీల హక్కుల పోరాట నీదుడు కొమరం భీం అని, ఆదివాసీల సంక్షేమ, వారి అభ్యున్నతికోసం తన తుదిశ్వాసవరకు పోరాడిన యోధుడు భీం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ, తెలంగాణ గిరిజన సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఆదివాసీల జీవన విధానాన్ని గుర్తించి వారి అభ్యున్నతికోసం పాలకులు కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్య సమితి ఆగష్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. కొమరంభీం, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజంగం కల్పించిన చట్టాల, ఆదివాసీ హక్కుల అమలుకోసం ప్రాణత్యాగాలు చేశారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికి ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. జల్ జంగల్ జమీన్లపై ఆదివాసీలకే సంపూర్ణ హక్కులు ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ కేంద్రంగా ఆదివాసీ ప్రజలను కూడగట్టి నిజం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ధీరుడు కొమరం భీం అని అయన సేవలను కొనియాడారు. ప్రపంచ వ్యాపితంగా ఆదివాసీలు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారని దీనికి పాలకుల నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఆదివాసీలు కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భీం పోరాట స్ఫూర్తిని కొనసాగించి గిరిజన చట్టాల అమలు, పరిరక్షణకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పల్నాటి ప్రశాంత్, నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, షాహీన్, విజయలక్ష్మి, బాణోత్ శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, బాణోత్ చందర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు..

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
**గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు**
**ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి**
**ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపాలి**

**ఖమ్మం ఆగష్టు 09 (అక్షరం న్యూస్)**
సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు.
గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.
నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి,ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. సమీక్ష లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం కలెక్టరేట్ లో పార్కింగ్ షెడ్ లు సోలార్ ప్యానెళ్లతో నిర్మించినట్లు తెలిపారు. ఆదేశాల మేరకు కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఇరిగేషన్ భూములు, దేవాదాయ భూముల వివరాలు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఏడిఇ కమర్షియల్ నాగమల్లేశ్వర రావు, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అప్పు చెల్లించాలని ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్య



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి / ( అక్షరం న్యూస్ )ఆగస్టు09:**
అప్పు చెల్లించాలని బంధువులు ఒత్తిడి తీసుకరావడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మేకటగట్టులో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ముక్క ఎల్లయ్య(52)కు భార్య రేణుక, ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు.ఆరు నెలల క్రితం పెద్ద కూతురు వివాహం చేశారు. వివాహ సమయంలో మండలంలోని పతేషాపూర్ గ్రామానికి చెందిన బంధువు మహేందర్ వద్ద రూ.2 లక్షలు అప్పు తీసుకున్నాడు.మహేందర్ ఆరు నెలల క్రితం ఎల్లయ్య పెద్ద కూతురు వివాహ కార్య క్రమానికి హాజరై తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కూతురు పెళ్లికి రావడం వల్లనే మహేందర్. మృతి చెందాడని, అతను ఇచ్చిన అప్పు డబ్బులు వెంటనే ఇవ్వాలని శుక్రవారం వారి బంధువులు మేకలగట్టుకు వెళ్లి ఎల్లయ్యపై ఒత్తిడి చేశారు.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఎల్లయ్య శుక్రవారం అర్థరాత్రి ఒంటింట్లోని ఇనుప పైపుకు ఉరి వేసుకొని చనిపోయాడు. కుటుంబ సభ్యులు శనివారం ఉదయం లేచి చూసే సరికి మృతదేహం వెళ్ళాడుతూ కనిపించడంతో వారి రోదనలు మిన్నంటాయి. మృతుడి భార్య రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# రఘునాథపల్లిలో ఘనంగా రక్షాబంధన్

**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 09:**
అక్కా తమ్ముడు.. అన్నా చెల్లెల అనురాగం.. ఆప్యాయతతో పాటు ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచేదే రాఖీ, అక్కా తమ్ముళ్ల అనురాగానికి అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతిబింబంగా నిలిచే రక్షాబంధన్ పండ గను మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మెట్టినింటి



నుండి పుట్టింటికి వచ్చిన అడపడచులతో పల్లెలు కళకళలాడాయి. అక్కా చెల్లెళ్లు. తమ అన్నా తమ్ములకు ప్రేమానురాగాలతో రాఖీలు కట్టి స్వీట్లు తి నిపించడంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. అదేవిధంగా మండలంలోని గబ్బెటగ్రామానికి చెందిన మహమ్మద్ రంజాన్ కు గత 15 ఏళ్లుగా గ్రామానికి చెందిన సమ్మక్క రాఖీ కడుతు అన్నాచెల్లెళ్ల ఆప్యాయత అనుబంధాన్ని పంచుకుంటున్నారు,రాఖీ పండుగ సందడితో ఆలయాలు భక్తులు బస్టాండ్లు మహిళ ప్రయాణికులతో కిటకిటలాడాయి

# ఘనంగా యజ్ఞోపవీతం, హెూమం కార్యక్రమం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాఖి, నూలు పౌర్ణమి సందర్భంగా గోదావరిఖని పట్టణ మార్కండేయకాలని శివాలయంలో యజ్ఞోపవీత కార్యక్రమంతో పాటు హెూమం నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మొదలైన యజ్ఞోపవీతం హెూమ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొని అర్చకులు రాఘవాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య జంజరాలను ధరించారు. అనంతరం హెూమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఏడాది రాఖీ పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో పద్మశాలి కుల బాంధవులు యజ్ఞోపవీత కార్యక్రమంలో నూతన యజ్ఞోపవీతాన్ని ధరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు, భూర్ల దామోదర్, అనుమ రాయమల్లు, కొండి లక్ష్మీపతి, వంగ వీరస్వామి, వల్లకట్ల రాజేశం, నంబయ్య, పిట్ట లక్ష్మీ నరసయ్య, వడ్డేపల్లి దినేష్, మూర్తి, కొమురయ్య పోరండ్ల కొమురయ్య, వెంకటేశ్వర్లు, మాటేటి సతీష్, బోద్దుల వేణు, తాటిపాముల రాజేస్, శంకరయ్య, వేముల రజిత, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా నుంచి వచ్చిన మనవరాలి చేత రాఖీ కట్టించుకున్న కోలేటి దామోదర్

**పెద్దపల్లి మండల్ రూరల్ (ప్రతినిధి) ఆగస్టు 9 అక్షరం న్యూస్**
మాజీ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గారికి ఈ సంవత్సరం రాఖీ పండుగ చాలా ప్రత్యేకం. రాఖీ పౌర్ణమి సందర్భంగా, అమెరికా నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఆయన మనవరాలు భూవి తన తాతకు రాఖీ కట్టారు.
విదేశాల్లో ఉన్న మనవరాలు స్వయంగా వచ్చి రాఖీ కట్టడంతో దామోదర్ గారు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల మధ్య ఈ పండుగను ఆనందంగా



# అధికారుల నిర్లక్ష్యంతో ముప్పులోకి విద్యార్థుల ప్రాణాలు

## విద్యాశాఖ అధికారులు ఉన్నట్లు లేనట్లు -అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి
## 420 హామీలతో ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం
## కేసీఆర్ ప్రభుత్వ హయంలో రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదు
## సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 09 అక్షరం న్యూస్**
అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుస్తారని ఎన్నికల సమయంలో ప్రజలకు సాధ్యం కానీ అమలు చేయలేని హామీలు ఇచ్చి 420 హామీలతో ప్రజల గొంతును కాంగ్రెస్ ప్రభుత్వం కోసిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధుకర్, మాజి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటీసీ గంట రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత వైఖరి ప్రదర్శించడంతో ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీటి కొరత ఏర్పడిందని ఈశ్వర్ ఆరోపించారు నీటి నిర్వహణ కమిటీ నిర్ణయం ప్రకారం గోదావరి బేసిన్‌లో 6 లక్షల ఎకరాలకు మాత్రమే నీటిని అందిస్తామని, అందులో వరి పంటకు 3,93,430 ఎకరాలు ఆరుతడి పంటలకు 78,307 ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇస్తామనడం రైతాంగానికి పెద్ద దెబ్బ అని తెలిపారు ఎస్సారెస్పీ ఫేజ్-1లో 9.65 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాల్సి ఉండగా కేవలం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించారని అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాలను ఎండబెట్టే పరిస్థితి ప్రభుత్వం సృష్టించిందని మండిపడ్డారు గత నెలలో 6.5 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పి ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే ఇస్తామని చెప్పడం దారుణమని విమర్శించారు ఫేజ్-2 ప్రస్తావనే లేదని రైతులు నాట్లు పూర్తిచేసే సమయానికే నీటి లెక్కలు ప్రకటించడం ఏ విధానమో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే గతంలో ఎస్సారెస్పీ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 24.30 లక్షల ఎకరాలు సాగు అయ్యాయని కేసీఆర్ పాలనలో కాకతీయ కాలువతో పాటు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా క్రమం తప్పకుండా నింపినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 55 టీఎంసీల నీటితో 550 టీఎంసీలు నింపగలమంటూ రేవంత్ రెడ్డి చేసే



వాగ్దానాలు ప్రజలను మోసం చేయడమేనని ఎద్దేవా చేశారు

### యూరియా కొరతపై విమర్శలు

రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని ఈశ్వర్ తెలిపారు కేంద్ర మంత్రి ప్రకారం వానాకాలానికి కావలసిన 22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల్లో యూరియా అవసరం 9 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, కేవలం 4 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అందించారని, ఇంకా 5 లక్షల టన్నుల కొరత ఉందని చెప్పారు. ప్రైవేట్ షాపుల్లో యూరియా బస్తా ధర రూ.266 బదులు రూ.350%-%400 వసూలు చేస్తున్నారని, అదనంగా ఇతర ఎరువులు కొనాల్సిన షరతులు పెడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ హయాంలో బఫర్ స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుండి 5 లక్షల టన్నులకు పెంచి ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని 3 లక్షల టన్నులకు తగ్గించడంతో సమస్యలు పెరిగాయని ఆరోపించారు

### రైతు ఆత్మహత్యలు రుణమాఫీపై విరుచుకుపాటు

రేవంత్ రెడ్డి పాలనలో 600 రోజుల్లోనే 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇందుకు ప్రభుత్వ వైఫల్యాలే కారణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 49 వేల కోట్ల రుణమాఫీ హామీ ఇచ్చి, ఇప్పటివరకు కేవలం 21 వేల కోట్లనే మాఫీ చేసిందని, అందరికీ రుణమాఫీ అయిందని అబద్ధపు సంబరాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.కేసీఆర్ పాలనలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు మంజూరు చేశారని, ఒక్కసారిగా రూ.9 వేల కోట్లు ఇచ్చిన ఉదాహరణ దేశంలో ఎక్కడా లేదని గుర్తుచేశారు. ప్రస్తుతం మంత్రి లెక్కలు తెలుసుకోకుండా ఏది బడితే అది మాట్లాడుతున్నారని, ఇలాంటి అజాగ్రత్త వ్యాఖ్యలు అవమానకరమని వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, జక్కుల శ్రీకాంత్, గోపు ఐలయ్య, నారాయణదాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్‌కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్, హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు, రమణ, మాచర్ల నరేష్, తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్‌కుమార్, సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా రామగుండంలో
# బీజేపి కార్యకర్తలకు రాఖీ కట్టిన బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ శ్రీమతి లికందుల సంధ్యారాణిలి రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపు కున్నారు.రామగుండం పరిధిలోని వివిధ ప్రాంతాలలోని బిజేపి కార్యకర్తల ఇంటికి వెళ్లి వారి చేతులను రాఖీలతో అలంకరించి, సోదరభావాన్ని ప్రతిబింబించేలా రాఖీ వేడుకలని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రాఖీ పౌర్ణమి మన భారతీయ సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే పండుగ అన్నారు. సోదరి తన సోదరుని కాపాడాలని రాఖీ కడుతుంది అన్నారు.అలాగే సమాజంలో మహిళల భద్రత కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి అన్నారు...కార్యకర్తలకు స్వీట్లు తినిపించి రాఖీ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం రాఖీ పండుగ విశిష్టతను వివరిస్తూ మాట్లాడుతూ, ఈ పండుగ కుటుంబ సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, మన భారతీయ సంస్కృతి మహిమను చూపించే పర్వదినమని పేర్కొన్నారు.అన్నా తమ్ముల మధ్య ప్రేమ, గౌరవం, బాధ్యతలు వంటి మౌలిక విలువలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు...ఈ రాఖీ పర్వదినం సందర్భాన్ని బీజేపీ కార్యకర్తలతొ ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు...ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రంజిత్ కుమార్, పల్లె వంశీ ,మామిడి మణికంఠ, బులియన్ ప్రణయ్ కుమార్, సాగర్ల తేజ, పూసల మహేష్ ,బంగారు అఖిల్, క్రాంతి కుమార్ ,మామిడి విష్ణు, దాసరి మనీష్, తరుణ్, రాము, సాయి,జక్కన బాలు,సిలారపు కళ్యాణ్,రాజు,బీజేపీ స్థానిక నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువజన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 09 అక్షరం న్యూస్**
పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోయూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పెన్నుముక లాంటిదని కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ పిలుపునైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారు చాలామంది ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులయ్యారని అన్నారు యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు రానున్న రోజుల్లో కూడా యువతకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు గారు 30% యువకులకే టికెట్లు ఇస్తా అని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి



సురేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ పెద్దపల్లి మండల అధ్యక్షులు జడల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్ ఓదెల మండల అధ్యక్షులు రాహుల్ జూలపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రాకేష్ అయూబ్ నాంసాని శ్రీనివాస్ తూముల మహేష్ పవన్ కుమార్ కళ్యాణ్ మధుకర్ అనిల్ గంగుల వెంకటేష్ శ్రీనివాస్ నరేష్ తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 9/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చరణ్, మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మహబూబాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మిట్ట గడుపుల యాకూబ్, మండల యూత్ ఉపాధ్యక్షులు సమీర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కాసు సతీష్ , మండల యువజన నాయకులు కొండేటి కళాధర్, హరికృష్ణ, అభి, దినేష్, సందీప్, యశ్వంత్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 9/అక్షరం న్యూస్ :-**
భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ రోఫర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు మరియు ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడా అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే.18 నుంచి 59 సంవత్సరాల వరకు మాత్రమే అర్హులు అనగా14-08-1966 నుండి 14-08-2007 వరకు మాత్రమే.దీనికి కావలసిన ధృవ పత్రాలు.
రైతు బీమా అప్లికేషన్ ఫారం
రైతు పట్టా పాస్ బుక్
రైతు ఆధార్ కార్డు
నామిని ఆధార్ కార్డ్
మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించండి.

## జ్యోతిరావు పూలే సెంటర్ వద్ద ఎం సిపిఐయు, ఏఐసిటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 9/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే సెంటర్లో ఎం సిపిఐ యు- ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు విద్య ,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ఆయన అన్నారు. తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ కులగననను జరిపి బీసీ సామాజిక వర్గాలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.ఇట్టి బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని ఇట్టి బిల్లు ఆమోదించకుండా అనేక సాకులు చెబుతుందని ఇది సమంజసం కాదని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాల ను తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నేరడ వీరస్వామి, బోలకొండ సూరయ్య ,మహేష్, తరుణ్, బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులు లేని తండ్రికి కూతురు కట్టిన రాఖీ

### – కూతురు భావోద్వేగంతో కన్నీరు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 9/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ శనివారం అమీనాపురంలో రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేకమైన ఘట్టం చోటుచేసుకుంది.తోబుట్టువులు లేని ఒక తండ్రికి ఆయన కూతురు రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు,సుఖశాంతులు కలగాలని ప్రార్థించింది.ఈ సందర్భంగా కూతురు, “నాన్న నాకు అన్నయ్యలాంటివారు, నా రక్షణకు ఎప్పుడూ అండగా ఉంటారు” అని భావోద్వేగంగా తెలిపింది.రాఖీ కట్టిన అనంతరం తండ్రి తన కూతురికి కానుక అందించి, జీవితాంతం ప్రేమతో,రక్షణగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ క్షణం చూసిన కుటుంబ సభ్యులు,బంధువులు భావోద్వేగానికి లోనై శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ పండుగ కేవలం అన్న%-%చెల్లెమ్మల బంధానికే కాకుండా,కుటుంబంలోని ఆప్యాయత, అనురాగాన్ని ప్రతిబింబించే విలువైన పండుగగా నిలుస్తుందని ఈ సందర్భం మరోసారి నిరూపించింది.

# నీవు మాకు రక్షా-మేమంతా నీకు రక్ష

### అన్నా నీకు మేమున్నాం సోదర ప్రేమతో కన్నీటి ఆనంద భాష్పాల నడుమ రాఖీ వేడుకలు

### చిలువేరు సమ్మన్న కు కేసముద్రం మండల ఆడబిడ్డల ”రక్షా”బంధన్

### 500 మంది మహిళలు రాకీలు కట్టి చిలువేరు కు ఆశీర్వాదం



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 9/అక్షరం న్యూస్ :-**
అక్కా,తమ్ముళ్ల అన్నా చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా మన కోసంఅండగా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించుకోవడానికిరాఖీ పౌర్ణమి మంచి సందర్భం సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు చెల్లెమ్మా నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే అందుకే వారిఅనుబంధానికి ప్రతీకగా శ్రావణమాసంలో పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ) పండగ ను జరుపుకుంటారు. అటువంటీ రక్షా బంధన్ వేడుక కి నిజమైన అర్థం చెప్పారు.కేసముద్రం మండల మహిళా సోదరిమనులు నేను అనాధ ను నాకు ఎవరు లేరు అనే సందర్భములో మేము వున్నాం అన్న నీకు అంటూ,రక్షా బంధన్ తో ఆ అన్న కి రక్ష గా నిలబడి నిజమైన తోబుట్టువులు కూడా చూపని ప్రేమను ఆదరణ ను చూపారు కేసముద్రం మహిళా మణులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం మండలంలో ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకు లా ఆడపడుచులకి అన్న లా ఏ కష్టం వచ్చిన రెక్కలు కట్టుకొని వాలిపోయి వారికి అండగా నిలిచి నేను ఉన్నాను అంటూ ధైర్యం నింపుతారు.అలాంటి అన్న కష్టాల్లో మేము ఉండలేమా అని “రక్ష” బంధన్ కట్టి మరింత సోదర బంధాన్ని ఇచ్చి ఆనంద భాష్పాలు నింపారు.కేసముద్రం మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మండలం లోని వివిధ గ్రామాల నుంచి సుమారు 500 మంది మహిళలు రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు.వారి ప్రేమ అనురాగలకి మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై నా జన్మ%శీ%తా మీకు రుణపడి ఉంటానని అండగా నిలబడుతున్న ఆడబిడ్డల పాదాలకు ప్రణమిల్లి ఆశీర్వాద రక్షా ఇచ్చారు సమ్మిగౌడ్.

## ఘనంగా 65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 65 వ వార్షికోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే లిరాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్లి ఆదేశాలతో శనివారం రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లికౌటం సతీష్లి ఆధ్వర్యంలో రీగల్ సెంటర్ వద్ద సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింధి.అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి మరియు మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు ముస్తఫా మాట్లాడుతూ రాజకీయాల్లో , సమాజం లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు.., సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక యువతి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు%ొ% ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ ఉన్నత స్థానం పదవుల్లో ఉన్న వాళ్ళంతా కూడా యువజన కాంగ్రెస్ లో చురుక్కుగా పనిచేసే హ స్థాయికి ఎదిగారని,దేశ భద్రత యువత పైన ఉన్నది కాబట్టే కాంగ్రెస్ పార్టీ యువతకి ప్రాముఖ్యతని ఇస్తుంది అన్నారు రానున్న రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘం నాయకులు పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తిప్పారపు శ్రీనివాస్ గట్ల రమేష్ , పెద్దేళ్ళి ప్రకాష్ ,చుక్కల శ్రీనివాస్ ,బెంద్రం రాజిరెడ్డి దూళికట్ట సతీష్, కుడిదుల శివ బాబుమియా ,సింహాచలం దాసరి విజయ్ , నజీముద్దీన్ , బూర్ల శ్రీనివాస్ పంజా శీను ఆడేపు దశరథం సది భాస్కర్ అల్లి శంకర్ ,తౌటం శాంత ,దొంతుల కిరణ్ చొప్పరి శ్రీనివాస్ గంగ మల్లేష్ కన్నాల హరీష్ శివాజీ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లకు ‘రక్షా బంధన్’ వినూత్నంగా రాఖీ పండుగ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 09 అక్షరం న్యూస్:**
కల్వచర్ల గ్రామానికి చెందిన అర్జీ-3 ఐఎన్టియుసి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాఖీ పండుగ సందర్భంగా తమ సోదరీమణులతో కలిసి చెట్లు నాటి వృక్షాబంధన్ కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ అన్నదమ్ముల రక్షణ మేరకు ఎలా వారికి రాఖీ కడతామో చెట్లకు కూడా రాఖీ కట్టి వాటి సంరక్షణ బాధ్యతపై ప్రజలలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పర్యావరణహితంగా ప్రజలు నడుం బిగించి ప్రకృతి వనరులను పరిరక్షించుకోవాలని చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, కాపాడటంలో తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. చిన్నప్పటి నుంచే పిల్లలలో ఇలాంటి అవగాహన కల్పిస్తే వారి భవిష్యత్తుకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల గణేష్, పావని,కృష్ణవేణి, నవీన తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ..

### - రాఖీతో సోదరభావం పెంపొందుతుంది

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 09 అక్షరం న్యూస్:**
అన్నా చెల్లెల బంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని శనివారం మంథనిలోని రాజగృహాలో ఆయన సోదరీమణులు శ్వేత, శశికళ లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆయన తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతోఆనందంగా జరుపుకుంటారని అన్నారు. నాకు నీవు రక్షా...నేను నీకు రక్షా అంటూ ఆప్యాయతను చాటుతూ అన్నయ్యకు చెల్లెల్లు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కడుతారని ఆయన వివరించారు. అనంతరం పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్కు రాఖీలు కట్టారు. అలాగే మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలువురు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 09 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజు ఆధ్వర్యంలో శనివారం యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యోజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అన్వర్ తోపాటు లల్లు, మల్యాల మహేష్, ఇ రుగు రాళ్ల రాజు, చొప్పరి సంతోష్, నల్లెల్లి శంకర్, కా డిపల్లిసుమన్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం...

## అటవిని కాపాడుకుంటుంది ఆదివాసీలే... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ -ప్రపంచంలోనే ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక స్థానం...

## శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు -ఆదివాసీల విద్య వైద్య అభివృద్ధికి ఐటిడిఏ కృషి... ఐ టి డి ఏ పి ఓ బి రాహుల్

## కాగితాలకే పరిమితమవుతున్న ఆదివాసీల అభివృద్ధి...మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 9 /అక్షరం న్యూస్ :**
కొండ కోనల్లో నివసించే ఆదివాసి నివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, అడవులలో నివసిస్తూ వాగులు వంకలు అటవీ సంపదను కాపాడుకుంటూ జీవనాన్ని పొందుతారని, అటువంటి ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం నాడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు , గంటల దొర, మల్లుదొర, కొమురం భీం వంటి ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్ లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ఐటీడీఏ ఎంతో కృషి చేస్తుందని, విద్య వైద్యం వ్యవసాయం మౌలిక వసతులకల్పన, గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థినీ విద్యార్థుల రాష్ట్ర ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, వందల శాతం కాస్మోటిక్స్ మరియు కొత్త మెనూ ప్రవేశపెట్టి పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందిస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చదువుతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలు మరువకూడదని, ప్రతి గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా మరియు గిరిజన యువతి యువకులకు వివిధ రంగాలలో శిక్షణ అందించి వారికి స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందడానికి సౌకర్యాలు కల్పిస్తున్నామని, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు మన భద్రాచలం నుండి ఆరుగురు డాక్టర్లుగా సీట్లు సంపాదించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా డాక్టర్లు ఇంజనీర్లు కావాలని అందుకు విద్యార్థులు బాగా శ్రమించాలని అన్నారు. గిరిజన గ్రామాలలో వైద్యం పరంగా చాలా శ్రద్ధ తీసుకుంటున్నామని చెర్ల మణుగూరులలో సిహెచ్ సి సెంటర్లు ప్రారంభించి అధునాతన వైద్య పరికరాలతో డయాలసిస్ సెంటర్లు కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు సబ్సిడీతో వెదురు మునగ పామాయిల్ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని, అలాగే చేపల పెంపకం ద్వారా కూడా ఆర్థిక పరిపుష్టి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఆదివాసి గిరిజన యువకులు భాషతోపాటు శాస్త్రీయ పరంగా కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరికి వివిధ రంగాలలో శిక్షణ అందిస్తామని అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ముఖ్యంగా కొండరెడ్ల సంక్షేమానికి పాటుపడతానని అన్నారు.

ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మరియు వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు ,వసతిగృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు పిఓ, సబ్ కలెక్టర్ గిరిజన అభివృద్ధి కోసం ఉత్సాహం చూపుతున్నారని, గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదివాసి నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గిరిజన సంక్షేమానికి మరియు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, కోయ బాషా పరిరక్షణ కొరకు మరియు గిరిజన తెగల ఇలవేల్పుల పరిశోధనకు చూపిస్తున్న అభిమానాన్ని గుర్తించి వివిధ గిరిజన సంఘాల నాయకులు పిఓను గజమాలతో సన్మానించారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. మాట్లాడుతూ.**

గిరిజనులకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారు మన అటవీ సంపాదన కొల్లగొడుతుంటే ఆదివాసి మహనీయులు వారిని అడ్డుకొని అడవులు అంతరించిపోకుండా కాపాడడం వలన ఈరోజు మనం అటవీ ఫలాలను సేకరించి జీవనోపాధి పెంపొందించుకుంటున్నామని




అన్నారు. మనభూమి మన అడవి మన పంట పొలాలు కాపాడుకోవడం చట్ట ప్రకారం మన హక్కు అని, కాపాడుకున్న మన భూమిలో ఆర్గానిక్ పంటలు వేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని గిరిజనుల సంక్షేమానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని, గిరిజన రైతులు కానీ నిరుద్యోగ యువతీ యువకులు గాని వారు ఏ సహాయం కోరిన తప్పకుండా చేస్తానని, ముఖ్యంగా రైతులు పి ఎం జెన్ జీవన్ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో చేపల చెరువులు, పండ్ల చెట్లు, మునగ చెట్లు, ఆయిల్ ఫామ్ తోటలు, చేపల పెంపకం, మేకల పెంపకం వంటి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఎం ఎస్ ఎం ఈ యూనిట్ పథకం ద్వారా జీవనోపాధి పొందుతున్న గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు ప్రధానమంత్రి నోట మన్ కి బాత్ లో మహిళలను ప్రశంసించడంతో మన జిల్లా యొక్క పేరు లండన్ వరకు మరియు ఖండాంతరాలకు పాగిపోయిందని ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాలు ముఖ్యంగా నాయకుడు సంబంధించిన దేవరల మాస్కులు 150 వరకు ఢిల్లీకి పంపించామని ఈరోజు ఢిల్లీలో ఎవరు నోటివంట విన్న మన జిల్లా పేరే మారుమోగుతుందని అన్నారు. క్రీడల్లో కూడా మన గిరిజన విద్యార్థిని విద్యార్థులు మన జిల్లాలోనే అంతర్జాతీయ స్థాయిలో రాణించడం చాలా గర్వకారణమని, క్రికెట్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్లో కూడా మన గిరిజన పిల్లలే ఉండడం చాలా సంతోషకరమని అన్నారు. గిరిజన యువతకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, జీవనోపాధి కొరకు ఇచ్చే శిక్షణలకు గిరిజన యువత ముందుండాలని అన్నారు. మారుమూల ప్రాంత గిరిజనుల కొరకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశామని దాదాపు 6000 మంది ఆధార్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికీ అందించడం జరిగిందని అన్నారు. గిరిజన యువతకు ఆర్థిక పరిపుష్టి చెందడానికి అన్ని రకాల శిక్షణలు అందిస్తామని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా నేర్చుకునేది ఏది లేదని మీ గ్రామంలో దొరికే వనరుల తోటే జీవనోపాధి పొందే శిక్షణాలు అందిస్తామని అన్నారు. గిరిజనుల హక్కుల కొరకు రూపొందించిన చట్టాలు అమలయ్యే విధంగా చూస్తామని, పీసా చట్టం పగడ్బందీగా అమలు చేస్తామని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ ద్వారా అమలు చేసే ప్రతి పథకాలు గిరిజనులకే చెందేలా చూస్తామని, ప్రతి గ్రామంలో ఇందిరా సౌర జలవిద్యుత్ పథకం ద్వారా ప్రతి గిరిజన కుటుంబాలకు కరెంటు బోరు మోటారు సబ్సిడీ ద్వారా అందిస్తామని గిరిజన రైతులు మామూలుగా వేసుకునే పంటలు కాకుండా పట్టు పరిశ్రమ, పుట్ట గొడుగులు వంటి పంటలు వేసుకుని వారు జీవించడమే గాక పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని , గిరిజనులకు విద్యా వైద్యం వ్యవసాయం పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

**ఐటీడీఏ పీవో బి. రాహుల్. మాట్లాడుతూ**

గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఐటీడీఏ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని, గిరిజన విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు మరియు వారి యొక్క భాషను కాపాడుకుంటూ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలలు గురుకుల పాఠశాలలు కళాశాలల ఈఎంఆర్ఎస్ పాఠశాలలు నెలకొల్పామని, ప్రతి పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, ముఖ్యంగా గిరిజన బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో కరెంటు మరియు మంచినీరు మెనూ ప్రకారం భోజనము ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం పునాది నుంచే గట్టిపడడానికి సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం వలన గిరిజన చిన్నారుల విద్యాభ్యాసం 92% మెరుగుపడిందని, సంవత్సరం ఉద్దీపకం టు వర్క్ బుక్ ప్రవేశపెట్టామని విద్యార్థుల విద్యాభ్యాసం జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల్ని కాకుండా ప్రయాణంలో సర్వే పిల్ల కోసం కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పదవ తరగతి పాస్ అయిన తర్వాత వారు భవిష్యత్తులో ఏం అవ్వాలని కోరుకుంటున్నారో దానికి అనుగుణంగా కెరీర్ గైడెన్స్ 141 పాఠశాలల్లో ప్రవేశపెట్టామని మండల స్థాయి అధికారులతో ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని ఐటీడీఏ భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన ఈ అంశాలను అణువుగా తీసుకొని రాష్ట్రమంతటా అన్ని ఐటీడీఏలలో నిర్వహించేలా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి రిజల్ట్ లో కూడా మన జిల్లా మంచి రిజల్ట్ సాధించిందని, రాష్ట్రస్థాయిలో అంకంపాలెంలో చదివే బాలిక 575 మార్కులతో మంచి గుర్తింపు తెచ్చుకుందని, గిరిజన విద్యార్థుల క్రీడల కొరకు 25 లక్షల రూపాయలతో స్పోర్ట్స్ మెటీరియల్ అందించామని, ఉట్నూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో మన ఐటీడీఏకు ఓవరాల్ ఛాంపియన్షిప్ రావడం జరిగిందని అందుకు విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే పై చదువుల కొరకు మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్ట్ సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఇతర రాష్ట్రాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్లను కూడా పంపిణీ చేశామని, ఎం ఎస్ ఎం ఈ ద్వారా జీవనోపాధి పొందుతున్న గిరిజన మహిళలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని దేశ విదేశాలలో మన భద్రాచలం మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లకు మంచి పేరు వచ్చిందని, నిరుద్యోగ యువతకు వృత్తి శిక్షణలు ఇప్పిస్తున్నామని, డిగ్రీ పీజీ చదివిన పిల్లలకు క్యారియర్ గైడెన్స్ ద్వారా శిక్షణలు ఇప్పిస్తున్నామని, పదిమంది పీజీ విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాదులోని సాయి మందన ఇన్స్టిట్యూట్లో గ్రూప్ శిక్షణ ఇస్తున్నామని, గిరిజన గ్రామాలలోని చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో భద్రాచలంలో గిరిజనులు సేకరించే అటవీ ఫలాలను మరియు ఇప్పపూల సేకరణ



సంబంధించిన నూనె తయారు చేసే యంత్రాన్ని నెలకొల్పుతామని ఆయన అన్నారు. అలాగే కొండ రెడ్ల గ్రామాలలోని గిరిజనులకు పరంగా కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో ఉన్న గిరిజనులకు 15 మందికి బోరు బావులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కరెంటు మోటార్లు అందించడం జరిగిందని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించేలా గిరిజన మ్యూజియంను శ్రీ రామ నవమి నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్చే ప్రారంభించామని, ఆదివాసి కుటుంబాలకు గిరిజన వంటకాలు తయారు చేసుకుని అమ్మకాలు జరుపుకునేలా అవకాశం కల్పించామని, గిరిజన మ్యూజియంను మరింత అభివృద్ధి చేయడానికి కోటి రూపాయలు శాంక్షన్ అయ్యాయని వాటిని సెప్టెంబర్ మాసంలో మ్యూజియం ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, కోయ భాష అంతరించిపోకుండా నేటితరం యువతీ యువకులు మరియు గిరిజన విద్యార్థిని విద్యార్థులు కాపాడుకునేలా పదిమందికి తెలియడానికి ఐ టి డి ఏ ద్వారా ఏ కార్యక్రమం చేపట్టిన వాటికి సంబంధించిన ఆహ్వాన పత్రాలు ప్రశంస పత్రాలు అన్ని కోయ భాషలోనే ప్రచురించడం జరిగిందని, దీనిని ప్రేరణగా తీసుకొని నేటితరం గిరిజన యువకులు కూడా వారి పెళ్లి ఆహ్వాన పత్రాలు మరి ఇతర పత్రాలు కూడా పోయే భాషలోనే ప్రచురించారని అందుకు వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కోయ తెగకు సంబంధించిన ఇలవేల్పుల జాతరలు మరియు ఇతర గోత్రాలు పాతతరం కోయ తలపతులు, ఆర్తి బిడ్డలను బృందంగా ఏర్పాటు చేసి దాదాపు 120 గ్రామాలలో సేకరించడం జరిగిందని, సెప్టెంబర్ మాసంలో ఆ పుస్తకాన్ని కూడా విడుదల చేస్తామని అన్నారు. ఐటీడీఏ ఉన్నది గిరిజన సంక్షేమానికి అని, గిరిజనుల కొరకే ఐటీడీఏ అధికారులు సిబ్బంది పని చేస్తున్నారని, గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకే సంప్రదించవచ్చని గిరిజనులకు సూచించారు.

సబ్ కలెక్టర్ మ్రీనాలి శ్రేష్ట.మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని స్వచ్ఛమైన మనసున్న ఆదివాసి గిరిజనులకు మరియు ఆదివాసి బిడ్డలకు సేవ చేసే అవకాశం రావడం చాలా అదృష్టమని అన్నారు. ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు తమ భూములకు సంబంధించిన ఏ సమస్య ఉన్న నేరుగా తనకు సంప్రదించవచ్చని, మధ్యవర్తులను ఎవరిని నమ్మకం పెట్టుకోకుండా వారి భూములకు సంబంధించిన సమస్యలు లిఖితపూర్వకంగా రాసి తన దృష్టికి తీసుకువస్తే నా వంతు సహకారంగా తప్పకుండా మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, గిరిజనుల అభివృద్ధి కొరకు నా శాయశక్తుల ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఏవో సున్నం రాంబాబు,ఏసీఎంఓ రమేష్, ఏటిడిఓ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్ సి ఓ, డి ఎం జిసిసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ,గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర ,పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, సుధారాణి ,అరుణ , వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

---

# ఘనంగా మార్షల్ దుర్గం నగేష్ జన్మదిన వేడుకలు

### సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

### పేద పిల్లలకు పండ్లు పంపిణీ..

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి, ఆగస్టు 9:**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




ఎన్టిపిసికి చెందినసమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ జన్మదినాన్నిపురస్కరించుకొని సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి. శనివారం జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సిక్కు వాడలోని పేద పిల్లల మధ్య కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో దుర్గం నగేష్ , సాయి, శ్రీకాంత్ , సురేష్, రఘు, యువరాజు, మహేష్ తదితరులు బ్లడ్ బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమకు ఆదర్శమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ విద్య వైద్యం మొదలైన సదుపాయాలు అందేలా ఎంతగానో కృషి చేస్తున్నారు, దుర్గం నగేష్ ఆయురారోగ్యాలతో , అష్ట ఐశ్వర్యాలతో భార్యా పిల్లలతో సుఖ సంతోషాలతో పది కాలాలపాటుచల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడి మడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వచనాలు దుర్గం ప్రమీల, సింగర్ కామెర పద్మ, సమత సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి సంతోష్, చందనగిరి శివప్రసాద్, గన్న మహేష్ ,రామచందర్, గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి సంపత్, సిబ్బంది రాజు ,వందన, లలిత పాల్గొన్నారు.




---

# ఆదర్శంగా నిలిచేది ఆదివాసీ జాతినే...

- తెలంగాణాకు స్ఫూర్తి కొమురంభీం
- కొమురంభీం వారసులుగా ముందుకెళ్లాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 అక్షర న్యూస్**

నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ జాతినేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మల్హర్ మండలం కొయ్యూర్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కొమురం భీం పేరు తలవకుండా ఉద్యమం ముందుకుసాగలేదన్నారు. కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. మల్హర్ మండలం చూస్తే ఇక్కడ ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కానీ ఇక్కడ మనం కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్థంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలన్నారు. అయితే చదివేస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. మల్హర్ మండలం కొయ్యూర్లో కొమురంభీం విగ్రహావిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

---

# ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

### వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి

### సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం.

**పెద్దపల్లి, ప్రతినిధి**
**ఆగస్టు 9 అక్షరం న్యూస్**




గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాల యాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు. ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..
## ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది. ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీటీడీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది. సీబీటీడీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్-3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..


బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.

బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి. చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.

కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు. బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!



కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



## నడకే దివ్యౌషధం

జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు. నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.

పెసర ఉప్మా బైట్స్

కావలసిన పదార్థాలు



ఉప్మారవ్వ: కప్పు
పెసర్లు: రెండు కప్పు
బియ్యం: అరకప్పు
జీలకర్ర: పావు స్పూను
అల్లం : చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: రెండు
పోపు గింజలు: స్పూను
నూనె: టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!

# గాలికొదిలేసిన గిరిజన సంక్షేమం



న్యూఢిల్లీ,ఆగస్ట్9 అక్షరం న్యూస్:

గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచినీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు ఆవడం ఇప్పటికీ ఈచూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందించాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడంలేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, -టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది మరణిస్తున్నారు. ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లల్లో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజురోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీయువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి.

గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీహక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు. హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే పక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివశించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకర మని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ఇన హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యల కల్పన విద్యవిద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి.

# జడ్పీటిసి గెలుపు కోసం ఎత్తులు పైఎత్తులు

**పోలింగ్ కేంద్రాల మార్పుతో రాజకీయ రగడ**

కడప,ఆగస్ట్9 అక్షరం న్యూస్:

కడప జిల్లాలోని జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ట్విస్టులు మీద ట్విస్టులు వచ్చి చేరుతున్నాయి. జడ్పీటీసీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల మార్పు రాజకీయ దుమారం రేపుతుంది. పోలింగ్ సమయం దగ్గర పడుతూ ఉండటంతో అన్ని పార్టీలు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాయి.. దీంతో ఆ పార్టీలకు నిప్పులాంటి నిజాలు వెలుగు చూస్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు.. దీంతో దాదాపు నాలుగు వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఇక్కడ నెలకొంది.. ఈ అంశంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది.. జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి.. గత 25 సంవత్సరాలుగా ఎన్నడూ లేని సంస్కృతికి అధికారులు తెరలేరు.. దాదాపు ఆరు పోలింగ్ కేంద్రాలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మార్పు చేయడంతో రాజకీయ దుమారం చెలరేగింది.. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి అధికారులు పోలింగ్ కేంద్రాలను మార్చారని ఎన్నికల కమిషన్ కు వైసీపీ ఫిర్యాదు చేసింది.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో 10,601 ఓట్లు ఉన్నాయి.. 4000 ఓట్లు- ఉన్న ఆరు పోలింగ్ కేంద్రాలను ఆ ప్రాంతాలలో కాకుండా మరో ప్రాంతానికి మార్చడమే ఇక్కడ సమస్యగా మారింది... పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో మొత్తం 15 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి... వీటిలో 6, 7, 8 ,9 ,10 ,11 పోలింగ్ కేంద్రాలను అధికారులు వేరే ప్రాంతాలకు మార్చారు... ఇంటి ప్రక్కనే పోలింగ్ కేంద్రం ఉన్న ఆ ఓటర్ మాత్రం తన ఓటును నాలుగు కిలోమీటర్ల వెళ్లి వేసుకోవాల్సిన దుస్థితి ఇక్కడ నెలకొంది.. ఇదే ఇప్పుడు వైసీపీకి చిర్రెత్తేలా చేసిందట.. ఓటమి భయంతో టీ-డీపీ అధికారులపై ఒత్తిడి తెచ్చిందని ఆరోపిస్తోంది.. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు రాకుండా చేయడం వల్ల పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకొని సైక్లింగ్ లేదా రిగ్గింగ్ చేసుకోవాలని టీడీపీ భావిస్తున్నట్లు- కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు.గత 25 సంవత్సరాలుగా పులివెందుల నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చడం వల్ల దాదాపు నాలుగు వేల మంది ఓటర్లు ఫ్రీగా ఓటు-హక్కు వినియోగించుకోవడానికి వీలు లేకుండా పోయింది.. ఎర్రబెల్లి ఎంపీపీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ కు మార్చారు. ఎర్రబెల్లి ఎలిమెంటరీ స్కూల్ లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని, నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ కు మార్చారు. నల్లగొండు వారి పల్లిలోని ఎలిమెంటరీ స్కూల్ లో ఉన్న పోలింగ్ బూతును, నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ కు మార్చారు. నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎర్రబెల్లి ఎలిమెంటరీ స్కూల్ కు మార్చారు. నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎర్రబెల్లి ఎలిమెంటరీ స్కూల్ కు మార్చారు. నల్లపురెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని నల్లపురెడ్డిపల్లి ఎలిమెంటరీ స్కూల్ కు మార్చారు. దీంతో ఒక ప్రాంతంలోని వ్యక్తులు మరో ప్రాంతానికి వెళ్లి ఓటు-హక్కు వినియోగించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. పోలింగ్ కేంద్రాల మార్పుపై వైసీపీ తీవ్రంగా పరిగణించింది. ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసింది. పోలింగ్ కేంద్రాల మార్పుతో ప్రభుత్వం పుట్ట పాల్పడుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు ఒక పోలింగ్ పరిధిలోకి వచ్చే ఓటర్లను మరో పోలింగ్ బూత్ కు మార్చడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు.. ఇటీవల నల్ల గొండువారి పల్లెలో వైసీపీ నేతలపై హత్యాయత్నం జరిగిందని ఇటువంటి పరిస్థితులలో ఓటర్లు ఒక ఊరు నుంచి మరొక ఊరికి వెళ్లి ఓటు- హక్కును ఎలా వినియోగించుకుంటారని ఆయన ప్రశ్నించారు.. ఓటర్లకు భద్రత ఎవరు కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ కార్యకర్తలపై దాడులు, కేసులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ ఉన్న సమయంలో , ఓటర్లను బదిలీ చేయడం మరో దుర్మార్గమైన చర్య అని ఆయన ఆరోపించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరమన్నారు. అంతేకాకుండా కోర్టు దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకు వెళ్లినట్లు- ఆయన పేర్కొన్నారు..

# ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యం

## చంద్రబాబు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి,ఆగస్ట్9 అక్షరం న్యూస్:

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై వారితో చర్చించి నేడు నిర్ణయాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మంత్రి లోకేశ్ గిరిజనులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్ల నిధులు విడుదల చేసినట్లు- వివరించారు. భవిష్యత్‌లోనూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు.

# దేశంలో ఊపందుకున్న ట్రంప్ వ్యతిరేక ప్రచారం

- **అమెరికా ఉత్పత్తులు బ్యాన్ చేయాలన్న డిమాండ్**
- **ఎక్స్ వేదికగా కోకాకోలా, పిజ్జా, కెఎఫ్‌సిల బహిష్కరణ ఉద్యమం**



న్యూఢిల్లీ,ఆగస్ట్9 అక్షరం న్యూస్:

ట్రంప్ తీరుపై ఆగ్రహంతో ఉన్న భారతీయులు ఆయనకు వ్యతిరేకంగా ఏకమవుతున్నారు. అమెరికా ఉత్పత్తులను నిషేధించాలన్న స్థాయికి ప్రచారం చేస్తున్నారు. ఇది ఒక భారత్‌లోనే కాదు...ప్రపంచ వ్యాప్తంగా వస్తోంది. ట్రంప్‌కు వ్యతిరేకంగా సొంత దేశంతో పాటు అంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ట్రంప్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్యాంపెయిన్లలో భాగస్వాములవుతున్నారు. 1500కు పైగా పోస్టులు 'ట్రంప్ ఈజ్ అన్‌ఫిట్ ఫర్ ఆఫీస్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో, 'అరెస్ట్ ట్రంప్' అనే హ్యాష్‌ట్యాగ్, కీలక పదాలతో కూడిన పోస్టులు 1900 ఉన్నాయి. దాదాపు 300 మంది నెటిజన్లు వ్యక్తిగత దూషణలు, అవమానపర్చే పదాలతో 3000కు పైగా పోస్టులు చేశారు. అమెరికా అధ్యక్షుడిని టార్గెట్ చేసుకుంటూ ఇలాంటి పదాలను వినియోగించే ధోరణి ఇటీవల ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోయింది. అమెరికా ఉత్పత్తులు, వ్యాపారాలను బహిష్కరిం చాలంటూ భారత్ నుంచి విస్తృతస్థాయిలో పిలుపులు రావటం బహుశా ఇదే మొదటిసారి అని విశ్లేషకులు చెప్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలిపై భారతీయుల్లో వ్యతిరేకత పెరిగిపోతున్నది. భారత్‌తో పాటు- ఇతర దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న ఆయన తీరును వారు తప్పుబడుతున్నారు. ఒకప్పుడు ట్రంప్‌నకు మద్దతిచ్చినవారు, అమెరికాకు ఆయనే మళ్లీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారు సైతం ఇప్పుడు ఆయన వద్దంటే వద్దు అని తెగేసి చెప్తున్నారు. ఈ మేరకు ఆన్‌లైన్ వేదికగా పలు సామాజిక మాధ్యమాల్లో ట్రంప్‌నకు, అమెరికా ఉత్పత్తులు, కంపెనీలకు వ్యతిరేకంగా ప్రచారం తీవ్రమైంది. అమెరికా కంపెనీలను బాయ్ కాట్ చేయాలని, ట్రంప్ చర్యలను ప్రతిఘటించాలని కొందరు భారతీయులు పిలుపునిస్తున్నారు. భారత్‌లో 'ఎక్స్' వేదికగా ట్రంప్ వ్యతిరేక వైఖరి పెరిగిపోయిందని గుర్తించింది. రష్యా నుంచి చమురు ఉత్పత్తుల కొనుగోలు చేస్తున్నదన్న కారణంతో భారత్‌పై ట్రంప్ ఇప్పటికే 25 శాతం సుంకాన్ని విధించారు. పెనాల్టీగా పేర్కొంటూ ఈనెల 28న మరో 25 శాతం టారిఫ్‌ను విధించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైన విషయం తెలిసిందే. తాజా విశ్లేషణ ప్రకారం.. భారత్‌పై ఆయన విధించిన టారిఫ్ పెరుగుదల భారతీయుల్లో ఈ ఆగ్రహానికి కారణమైంది. అమెరికా కంపెనీలను టార్గెట్ చేసుకుంటూ వాటిని బాయ్ కాట్ చేయాలన్న క్యాంపెయిన్ 'ఎక్స్'లో తీవ్రమైంది. అమెరికాకు చెందిన ప్రముఖ వ్యాపారాలే లక్ష్యంగా వేలాదిగా ఎక్స్ పోస్టులు వచ్చి పడుతున్నాయి. ఇందులో పది వేల వరకు పోస్టులు కోకా -కోలాను బ్యాన్ చేయాలన్నవే ఉన్నాయి. 9,100కు పైగా పోస్టులు మెటాకు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌ను టార్గెట్ చేసుకున్నాయి. స్టార్‌బక్స్‌ను బాయ్ కాట్ చేయాలని 5,200కు పైగా పోస్టులు డిమాండ్ చేశాయి. ఇక 2,700 పోస్టులు పిజ్జాహట్‌ను, ఐదువేలకు పైగా పోస్టులు కెఎఫ్‌సిని టార్గెట్ చేశాయి. కనీసం పదివేల పోస్టులు 'బాయ్‌కాట్ యుఎస్ఎ', 'బాయ్ కాట్ యుఎస్', 'బాయ్ కాట్ అమెరికా' అనే కీలక పదాలను కలిగి ఉన్నాయి. ట్రంప్ టారిఫ్ వార్‌పై భారత్ మాత్రమే కాదు.. ప్రపంచంలోని పలు దేశాలు సైతం ఇదే వైఖరిని అవలంభిస్తున్నాయి. ఈ ఆగ్రహం కెనడాలో మూడు నెలల క్రితమే ప్రారంభమైంది. అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టాలని నిర్ణయించుకున్నది. ఈ మేరకు అత్యంత ప్రాచుర్యం కలిగిన అమెరికానో కాఫీని 'కెనడియానో'గా పేరు మార్చింది. ఇటు- యూరప్‌లో సైతం అక్కడి వినియోగదారులు యూఎస్ అవలంబిస్తున్న విదేశాంగ విధానంపై కూడా ఇదే స్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.సుంకాలతో గందరగోళం సృష్టిస్తున్న ట్రంప్ వ్యవహారం విషయంలో ఆయనకు చెందిన 'ట్రంప్ టవర్'పై చర్చ నడుస్తున్నది. ట్రంప్ విధిస్తున్న సుంకాలకు ప్రతిగా హైదరాబాద్‌తో పాటు- గురుగ్రామ్, కోల్‌కతా, ముంబయి, పూణేలలో గల 'ట్రంప్ టవర్' రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో విలాసవంతమైన అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లపై భారీ పన్నులు విధించాలని పలువురు సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు.

## ధర్మస్థల వ్యవహారంలో కానరాని పురోగతి

- **చూపిన చోటల్లా తవ్వుతున్నా బయటపడని ఆనవాళ్లు**

బెంగళూరు,ఆగస్ట్9 అక్షరం న్యూస్: ధర్మస్థలలో సిట్ దర్యాప్తు ఒకవైపు, తవ్వకాలు మరోవైపు కొనసాగు తున్నాయి. అయితే ఆధారాలు పెద్దగా లభించడం లేదు. తవ్వకాలు, తమకు దొరికిన ఎముకలు, ఇతర అవశేషాలకు సంబంధించి సిట్ అధికారులు వివరాలను వెల్లడించకుండా గోప్యంగా ఉంచారు. తవ్వకాలు చేస్తున్న చోటు-కు ఉప్పుమూటల్ని తీసుకువెళుతున్నారు. దొరికిన వాటిని సంచుల్లో ఉంచుకుని, వాటికి తెల్లవస్త్రాన్ని చుట్టి తీసుకువెళుతున్నారు. బెళ్తంగడి సిట్ కార్యాలయానికి తీసుకువెళ్లి, అక్కడి నుంచి మణిపాల్ కేఎంసీకి పంపిస్తున్నారు. మణిపాల్ నుంచి బెంగళూరులోని ఫోరెన్సిక్ ప్రయోగశాలకు ఆయా సంచులను చేరవేస్తున్న ఘట్టం నిగూఢంగా సాగుతోంది. ధర్మస్థలలో సిట్ చేపట్టిన కార్యాచరణకు, తమకు సంబంధాన్ని అంటగడుతూ కొన్ని ప్రచార మాధ్యమాలు, యూట్యూబర్లు చేస్తున్న ప్రచారాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఆలయ ప్రముఖుడు హర్షేంద్రకుమార్ హెగ్గడే వేసుకున్న అర్జీని సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం తోసిపుచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ప్రశ్నిస్తూ ధర్మస్థల కార్యదర్శి హర్షేంద్ర కుమార్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రచార మాధ్యమాలను నియంత్రించాలని పదేపదే న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన అవసరం ఏముందని జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ నేతృత్వంలోని పీఠం అనుమానాన్ని వ్యక్తం చేసింది. మీమ్‌లు, అభ్యంతరకరమైన అంశాలపై కర్ణాటకలోని న్యాయస్థానంలో అర్జీ వేసుకోవాలన్నారు. మీకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేయవలసిన అవసరం మాధ్యమ ప్రతినిధులకు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఇకపోతే తాను వందలాది శవాలను పూడ్చి పెట్టానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు భీమ సహకారంతో ప్రత్యేక దర్యాప్తు దళం సిట్ తవ్వకాలను కొనసాగిస్తోంది. అయిత అక్కడ పెద్దగా ఎలాంటి శవాల ఆనావాళ్లు కానరావడం లేదు. మొదట 13 ప్రాంతాలు, అనంతరం ఒక కొత్త ప్రదేశంతో పాటు, మరో మూడు ప్రాంతాలను ఆ వ్యక్తి చూపించాడు. వాటిలో మొదటి 12 ప్రాంతాల్లో తవ్వకాలు పూర్తిచేయగా, ఆరో ప్రాంతంలో మాత్రమే ఎముకలు లభించాయి. మరో చోట ఉరి వేసుకున్న వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. 13వ ప్రాంతంలో తాను ఎనిమిదికిపైగా మృతదేహాలను పూడ్చి పెట్టానని ఆ వ్యక్తి చెప్పడం గమనార్హం. ఆ ప్రాంతాన్ని కాదని.. గురువారం కొత్తగా గుర్తించిన ప్రాంతంలో తవ్వకాలు చేపట్టినా ఏమీ లభించలేదు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భీమను సిట్ అధికారులు విచారించారు. అతను కొత్తగా చూపించిన మూడు ప్రాంతాల్లో ఒక చోట సాయంత్రం వరకు తవ్వారు. అయినా తాను మరో 30 ప్రాంతాలను చూపిస్తానని, అక్కడ తవ్వకాలు చేయాలని కోరాడు. జీపీఆర్ కోసం...: భీమ చూపించిన 13వ ప్రాంతంలో తవ్వకాలకు ముందస్తుగా జీపీఆర్ పరికరాన్ని వినియోగించి తవ్వకాలు కొనసాగించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడం, జీపీఆర్ పరికరాన్ని బాడుగకు తీసుకోవలసిన అవసరం ఉండడంతో ఆ ప్రదేశంలో తవ్వకాలు సాగలేదు. ఎవరూ అక్కడకు రాకుండా సాయుధదళాన్ని భద్రతకు నియమించారు.

# రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

- కవ్విట్ బిజెపి నినాదంతో ముందుకు వెళ్లాల్సందే
- గాంధీభవనల్‌ఓ క్వింట్ఇండియా కార్యక్రమంలో పిసిసి చీఫ్

హైదరాబాద్,ఆగస్టు9 అక్షరం న్యూస్:

రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీ-ష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్య కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.





## మంత్రాలయ ఉత్సవాలకు టిటిడి పట్టు వస్త్రాలు

మంత్రాలయం,ఆగస్టు9( అక్షరం న్యూస్:

తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టు- వస్త్రాలు ఊరేగింపుతో రాఘవేంద్రస్వామి మఠం చేరుకున్నాయి. శనివారం రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల సందర్భంగా టిటిడి ఎఇఓ రామకృష్ణ తిరుమల తిరుపతి దేవస్థానాల నుండి శ్రీవారి వస్త్రాన్ని తీసుకువచ్చారు. శ్రీ మఠం అధికారులు,పండితుల వేద మంత్రాల మధ్య మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన ఆర్చి మహాద్వారం వద్ద నుంచి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. మధ్వ కారిడార్ గుండా శ్రీ మఠానికి చేరుకున్న వారు గ్రామ దేవత శ్రీ మంచలమ్మకు చీరను అందజేసి విశేష పూజలతో సమర్పణతో మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీవారి వస్త్రాన్ని స్వామిజీకి అప్పగించారు. శ్రీ స్వామిజీ భక్తితో శ్రీ స్వామి వారి మూల బందావనం వద్ద వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం టీటీడీ అధికారులు శ్రీవారీ శేషవస్త్రం, ప్రసాదాలను స్వామిజీకి సమర్పించారు. ఈ సందర్భంగా స్వామిజీ శ్రీరామకృష్ణ ను అతని కుటుంబ సభ్యులకు ఆశీర్వదించారు, వారిని శేషవస్త్రం, మెమెంటో మరియు ఫల మంత్రాక్షతలు అందజేసి సత్కరించారు.

## సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు

**ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయం**




న్యూఢిల్లీ,ఆగస్ట్9 అక్షరం న్యూస్:

ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల కనీస సగటు-బ్యాలన్స్ నిబంధనల్లో భారీ పెంపు చేస్తున్నట్లు- ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ మార్పు మెట్రో, అర్బన్, సెమీ-అర్బన్, గ్రామీణ బ్రాంచ్‌ల ఖాతాదారులందరిపై ప్రభావం చూపనుంది. ఈ పెంపుతో దేశీయ బ్యాంకులలో అత్యధిక 'కనీస సగటు-బ్యాలన్స్' ఐసీఐసీఐ బ్యాంక్‌దే అవుతోంది. కొత్తగా సవరించిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల ఖాతాదారులు సగటు-న 50,000 కనీస నిల్వ ఉంచాలి. ఇది ఇంతకుముందు ఉన్న 10,000 నుంచి 50,000 కు పెరగడంతో.. ఐదు రెట్లు-పెరిగినట్టే. సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో కనీస బ్యాలెన్స్ 5,000 నుంచి 25,000కు పెరిగింది. అలాగే గ్రామీణ బ్రాంచ్‌లలో మాత్రం 2,500 నుంచి 10,000కు పెంచారు. ఇకపోతే, దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు సాధారణంగా 2,000 నుంచి 10,000 వరకు మాత్రమే ఉంచేలా నిబంధనలు అమలు చేస్తుంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మెట్రో, అర్బన్‌లో 10,000, సెమీ-అర్బన్‌లో 5,000, గ్రామీణ బ్రాంచ్‌లలో 2,500గా ఉంచింది. బ్యాంకులు తమ రోజువారీ కార్యకలాపాలు, పెట్టు-బడుల ఖర్చులను తీర్చుకునేందుకు మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను అమలు చేస్తాయి. ఈ పరిమితి కంటే తక్కువ నిల్వ ఉంచిన ఖాతాదారులపై జరిమానాలు కూడా వేస్తుంటాయి. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత సవరించిన ఫీజు చార్ట్ ప్రకారం జరిమానాలు విధించనుంది.

## వైఎస్ సునీతారెడ్డి ఆవేదన అర్థంచేసుకోవాలి

**ఆమెకు అంతా అండగా నిలవాల్సిందే: లోక్‌సత్తా**

విజయనగరం,ఆగస్టు9అక్షరం న్యూస్:

తన తండ్రి మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్ల అయినా తమ కుటుంబానికి న్యాయం జరగలేదంటున్న వైఎస్ సునీత రెడ్డి ఆవేదనను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తన తండ్రిని హత్య చేసిన వారు.. దానికి సహకరించిన వారు.. రాజకీయాల నీడలో పబ్లిక్‌గా తిరుగుతుంటే ఎవ్వరు ఏమి చెయ్యలేని పరిస్థితి నెలకొందని ఆమె ఆందోళన చెందుతున్నారన్నారు. హైకోర్టులో 6 కేసులు, సుప్రీంకోర్టులో 6 కేసులు ఉన్నాయని,ఆమె చెబుతున్నారని ఒక ఆడపిల్ల ఆధారాలతో ఎవరు హత్య చేశారో, దానికి ఎవరు సహకరించారో,ఎవరు తమ కుటుంబాన్ని ఎలా తప్పుత్రోవ పట్టించారో వివరాలతో ప్రాణాలకు తెగించి బయట పెడుతున్నా,పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ,కేంద్ర దర్యాప్తు సంస్థలు త్వరగతిన న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా తగిన న్యాయం సునీత రెడ్డికి జరిగేలా చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. రాజకీయాల్లో వివేకా హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందని,దర్యాప్తు సంస్థలు మొద్దు నిద్రలో ఉన్నట్టు- కనిపిస్తోందని భీశెట్టి ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా కుట్రలు ఛేదించడంలో విఫలం కావడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్టు- ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదన్నారు.

## రాహుల్ అసత్య ఆరోపణలు: అసోం సిఎం

గువహటి,ఆగస్టు9(అక్షరం న్యూస్:

జేపీ గెలిచిన ప్రతిసారీ ఎన్నికల పక్రియలో తప్పులు జరిగాయని ఆరోపించడం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి అలవా-టైపోయిందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మండిపడ్డారు. దేశంలో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయి ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై హిమంత స్పందించారు. రాహుల్ గాంధీ ఎన్నికల్లో గెలిచినప్పుడు.. అంతా బాగానే ఉంటుందని, బీజేపీ గెలిచినప్పుడు మాత్రం తప్పు జరుగుతుందా? అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక, తెలంగాణలో 'ఓటు- చోరీ' జరగలేదా? బీజేపీ గెలిస్తే మాత్రం 'ఓటు- చోరీ' జరుగుతుందా' అని ఆయన నిలదీశారు.


## బహుశా రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటా : మల్లారెడ్డి

హైదరాబాద్,ఆగస్టు9((అక్షరం న్యూస్:

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ నిర్వహణ నిమిత్తమే చార్జీల పెంపు

**పండుగ తర్వాత చార్జీలు యథాతథం : ఆర్టీసీ యాజమాన్యం**




హైదరాబాద్,ఆగస్టు9( అక్షరం న్యూస్:

రాఖీ పండుగకు చార్జీలు పెంచడంపై ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్టీసీ నిర్వహన కారణంగా కొంత చార్జీలు పెంచినట్టు తెలిపింది. పండుగ తరువాత రేట్లు యథాయథంగా ఉంటాయని వెల్లడించింది. ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సుల్లో చార్జీలు పెంచినట్లు వెల్లడించింది. ఆ తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు లేకున్నా బస్సులను వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని వెల్లడించింది. 'సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతికైనా రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్‌ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం రాఖీ పండుగకు నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11వ తేదీ వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ప్రకారం స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను రాఖీ పండుగ సందర్భంగా సంస్థ సవరించింది. రాఖీ పౌర్ణమికి ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం సూచిస్తోంది. ఆర్టీసీ సిబ్బంది ఎంతో అనుభవజ్ఞులని, సొంతూళ్లకు వెళ్లే వారు తమ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతూ.. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.' అని తెలిపింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో రాఖీ పండుగ ప్రయాణికుల రద్దీ నెలకొంది. సికింద్రాబాద్ జేబీఎస్, ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్టాండ్లలో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు.

## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

**ఫోన్ ట్యాపింగ్‌లో తండ్రీకొడుకుల హస్తం : బండిసంజయ్**

కరీంనగర్,ఆగస్టు9 అక్షరం న్యూస్:

ఎప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుపాలు కావల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలన్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుందని పేర్కొన్నారు. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉందని, కానీ విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు.



## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు

రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి

సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ

హైదరాబాద్,ఆగస్టు9అక్షరం న్యూస్:తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# సల్మాన్‌తో కలిసి నటిస్తే చంపేస్తాం : బిష్ణోయ్‌గ్యాంగ్

ప్రముఖ హిందీ హాస్య నటుడు కపిల్ శర్మ కెఫెపై దుండగులు మరోసారి కాల్పులు తెగబడిన విషయం తెలిసిందే. కెనడాలోని ఆయన నడుపుతున్న కప్స్ కెఫెపై గురువారం కొందరు తుపాకులతో కాల్పులు జరిపారు. కారులో వచ్చి.. కెఫెకు సమీపంగా వెళ్తూ దాడికి పాల్పడిన వీడియో నెట్టింట వైరలవుతోంది. నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో కాల్పుల ఘటన. ఇది తమ పనే అని గ్యాంగ్‌స్టర్ గోల్డీ ధిల్లాన్ ఆన్‌లైన్ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో ఉన్న సాన్నిహిత్యం కారణంగానే హాస్యనటుడిని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఆడియో ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. లారెన్స్ బిష్ణోయ్ గ్రూప్‌నకు చెందిన హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ ఆడియోను రికార్డ్ చేశాడు. 'కపిల్ శర్మకు చెందిన రెస్టారంట్‌లో ఇటీవల, ఇప్పుడు కాల్పులు జరిగాయి. నెట్‌ఫ్లిక్స్ షోకి సల్మాన్‌ఖాన్‌ను ఆహ్వానించడమే అందుకు కారణం' అని ఆడియోలో పేర్కొన్నాడు. సల్మాన్‌ఖాన్‌తో పనిచేసే దర్శకుడు, నిర్మాత, నటులను చంపేస్తానంటూ అతడు హెచ్చరికలు చేశాడు. 'సల్మాన్‌తో కలిసి ఎవరైనా పనిచేస్తే.. అది చిన్న నటుడైనా, చిన్న దర్శకుడైనా సరే మేము ఎవరినీ వదిలిపెట్టము. చంపేస్తాం. వారిని చంపడానికి ఎంతకైనా తెగిస్తాము' అని అందులో బెదిరించాడు. జులై నెలలో కెనడాలో కపిల్ కప్స్ కెఫెను ప్రారంభించారు. కెఫెన్ తెరిచిన కొన్నిరోజులకే సిబ్బంది లోపల ఉండగానే ఉదయం 1:50 సమయంలో పలుమార్లు కాల్పులు జరిపారు దుండగులు. కెఫె కిటికీలపై పది బుల్లెట్ రంధ్రాలు ఏర్పడ్డాయి. అయితే.. అదృష్టవశాత్తూ ఆ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. 'ది కపిల్ శర్మ షో'తో పాపులర్ అయిన కపిల్ హీరోగాను వెండితెరపై మెరిశాడు. క్రూ, ఫిరంగీ, ట్యూబ్‌లైట్, కిస్ కిస్కో ప్యార్‌కరూన్ వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించాడీ కామెడీ కింగ్.

## హ్యాపీ బర్త్‌డే బావ గారూ

### మహేశ్‌కుమార్ పుట్టిన శుభాకాంక్షలు



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు నేడు 50వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు ఆయన మరదలు, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు బావగారు. మీ మంచితనంతో మాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటారు. ప్రతి సంవత్సరం మీకు ఇలాగే మంచి జరగాలని కోరుకుంటున్నాను. లవ్ యూ అంటూ శిల్పా రాసుకోచ్చింది. దీనితో పాటు ఒక ఫొటోను జత చేసింది. ఇక శిల్పా పోస్ట్ చేసిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు



సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న S S M B29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు. సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి ధన్యవాదాలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.

## నితిన్ జోడికి బ్యాడ్ లుక్ బ్యూటీ




టాలీవుడ్ కుర్ర హీరో నితిన్. జయం సినిమాతో హీరోగా పరిచయమైన నితిన్ ఆతర్వాత దిల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. కానీ నితిన్ ఖాతాలో హిట్స్ మాత్రం పడలేదు. అప్పట్లో నితిన్ వరుసగా 13 ఫ్లాప్స్ అందుకు న్నాడు. రాజమౌళి దర్శకత్వంలో నితిన్ సై అనే సినిమా చేశాడు. ఈ సినిమా భారీ హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా 13 ఫ్లాప్స్ అందుకున్నాడు. చాలా కాలం తర్వాత ఇష్క్ సినిమాతో హిట్ అందుకున్నాడు. ఇష్క్ తర్వాత, గుండె జారీ గల్లంతయ్యిందే సినిమాతో హిట్స్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. ఆ మధ్య వెంకీ కుడుముల దర్శకత్వంలో భీష్మ సినిమా చేశాడు. ఈ సినిమా హిట్ అయ్యింది. భీష్మ సినిమా హిట్ తర్వాత యధావిధిగా వరుసగా ఫ్లాప్స్ అందుకున్నాడు. రీసెంట్ డేస్ లో నితిన్ సినిమాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. మాచర్ల నియోజకవర్గం, రాబిన్ హుడ్ ఫ్లాప్ అయ్యాయి. రీసెంట్ గా తమ్ముడు సినిమాతో మరో ఫ్లాప్ తన ఖాతాలో వేసుకున్నాడు. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా దారుణంగా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు జబర్దస్త్ వేణు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇప్పుడు మరోసారి తెలంగాణ బ్యాడ్రాప్ లో ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు.

## టీమ్‌ఇండియా కెప్టెన్ ఇప్పటికే ప్రాక్టీస్ షురూ

### ఆసియా కప్ కు సిద్ధమవుతోన్న టీమ్‌ఇండియా

2025 ఆసియా కప్ ఎడిషన్ సెప్టెంబర్? నెలలో ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9న ప్రారంభమై అదే నెల 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈసారి భారత్ డిఫెండింగ్ ఛాంపియన్? హెూదాలో బరిలోకి దిగుతోంది. అలాగే ఈ ఏడాది కూడా టైటిల్ లక్ష్యంగా బరిలో దిగనుంది. ఈసారి ఆసియా కప్ ప్రత్యేకంగా అలరించడానికి సిద్ధమవుతోంది.

# మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది..





మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# చాన్సుల కోసం అందాల ఆరబోత



ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.

## నిహారిక ఎమోషనల్ పోస్ట్



మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలం గాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహారిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.


# యశస్వి జైస్వాల్ మరో వీరేంద్ర సెహ్వాగ్

### జైస్వాల్ బ్యాటింగ్ తీరు అందరి దృష్టిని ఆకర్షించింది

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్

భారత టెస్ట్ జట్టు ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఇటీవల రెండు సెంచరీలతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా ఇంగ్లండ్ జట్టుతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో జైస్వాల్ బ్యాటింగ్ తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అద్భుతమైన ఆటతీరుకు గానూ యశస్వి జైస్వాల్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ యశస్వి జైస్వాల్‌ను ఎంతగానో ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ.. యశస్వి జైస్వాల్ బ్యాటింగ్ చూసినప్పుడు తనకు వీరేంద్ర సెహ్వాగ్ గుర్తుకు వస్తారని అన్నారు. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో భాగంగా.. ఐదో టెస్ట్ మ్యాచ్‌ను మైఖేల్ క్లార్క్ సమీక్షిస్తూ యశస్వి జైస్వాల్‌ను అభినందించారు. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశారు. ఈ ఇన్నింగ్స్‌తో టీమిండియా ఇంగ్లండ జట్టు ముందు 374 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 6 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ విజయంపై మైఖేల్ క్లార్క్ మాట్లాడుతూ.. "మొదటి రోజు పిచ్ చూసిన తర్వాత ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు జరుగుతుందని ఎవరూ ఊహించి ఉండరు. మొదటి ఇన్నింగ్స్‌లో రెండు జట్లు కూడా మంచి స్కోరు సాధించడానికి చాలా కష్టపడ్డాయి." అని అన్నారు. మైఖేల్ క్లార్క్ ఇంకా మాట్లాడుతూ.. "మొదటి ఇన్నింగ్స్‌లో పిచ్ చాలా పచ్చగా ఉంది. కానీ రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ పరిస్థితులు మెరుగయ్యాయి. కానీ యశస్వి జైస్వాల్ ఆడిన తీరు అద్భుతం. రాబోయే కాలంలో అతను ఒక సూపర్ స్టార్ అవుతాడని నేను భావిస్తున్నాను. క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధిస్తాడు. జైస్వాల్ బ్యాటింగ్ నాకు వీరేంద్ర సెహ్వాగ్‌ను గుర్తు చేస్తుంది." అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నారు. సెహ్వాగ్ బ్యాటింగ్‌ను గుర్తుచేసుకుంటూ మైఖేల్ క్లార్క్ మాట్లాడుతూ.. "వీరేంద్ర సెహ్వాగ్ క్రీజులో ఉన్నప్పుడు అతడిని ఆపడం అసాధ్యం. ఇప్పుడు యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో కూడా అలాంటి మెరుపులు కనిపిస్తున్నాయి. అతను ఒక అద్భుతమైన ఆటగాడు, చాలా ప్రతిభావంతుడు" అని మైఖేల్ క్లార్క్ ప్రశంసించారు.

## కాంతార టీమ్‌ను వెంటాడుతున్న విషాదాలు



రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న 'కాంతార చాప్టర్?1' సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటినుంచే టీమ్‌ను అనేక ప్రమాదాలు, విషాద సంఘటనలు కలవరపెడుతున్నాయి. తాజాగా, ప్రముఖ కన్నడ నటుడు టి. ప్రభాకర్ కళ్యాణి గుండెపోటుతో మరణించారు. ఉడిపిలోని హిరియడ్కలోని తన నివాసంలో ఆయన కుప్పకూలి చనిపోయారు. ఆయనకు గుండెకి సంబంధించిన చికిత్స జరిగినట్టు సమాచారం. కొద్ది రోజుల క్రితం ఆయన కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. చికిత్స తర్వాత బాగానే ఉన్నా, హఠాత్తుగా గుండెపోటు రావడంతో కన్నుమూసారు.గత కొద్ది రోజులుగా కాంతార ఛాప్టర్ 1మూవీకి సంబంధించిన ఎవరో ఒకరు ఇలా కన్నుమూస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. కాంతార చాప్టర్ 1 సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ వరుసగా ప్రమాదాలు, విషాద సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. గత నవంబర్‌లో జూనియర్ ఆర్టిస్టులను తీసుకెళ్తున్న వ్యాన్‌కి ప్రమాదం జరగడంతో చాలా మందికి గాయాలు అయ్యాయి.ఆ తర్వాత మళయాళీ జూనియర్ ఆర్టిస్ట్ కపిల్ (33) నదిలో మునిగి చనిపోవడం, హాస్యనటుడు రాకేష్ పూజారి (33) గుండెపోటుతో మరణించడం వంటి సంఘటనలు చిత్ర బృందాన్ని కలవరపరిచాయి. ఇటీవల కళాభవన్ నిజూ కూడా గుండెపోటుతో మరణించినట్టు శాండల్ వుడ్ వర్గాలు తెలిపాయి.

మరోవైపు కర్ణాటక రాష్ట్రం శివమొగా జిల్లా మణి జలాశయంలో షూటింగ్ జరుగుతున్న సమయంలో బోటు తిరగబడి నటుడు-దర్శకుడు రిషబ్ శెట్టితో పాటు 30 మంది నీటిలో పడిపోయినట్టు ఇటీవల వార్తలు చ్చాయి. అయితే, హొంబాలే ఫిలింస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆదర్శ్ ఈ వార్తలను ఖండిస్తూ.. గాలి వాన వల్ల సెట్ కూలింది తప్ప ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అని ఆయన తెలియజేశారు. గతంలో కూడా గాలి వాన వలన కాంతార టీమ్ వేసిన భారీ సెట్ కుప్పకూలింది. ఆ సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే మూవీ రిలీజ్‌కి దగ్గర పడుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు టీమ్‌ని టెన్షన్‌కి గురి చేస్తుంది. ఈ సినిమాకోసం హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి చాలా హార్డ్ వర్క్ చేశాడు. ప్రత్యేకమైన యుద్ధ కళను కూడా నేర్చుకున్నాడు, భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2 విడుదల చేయబోతున్నారు.

## కే రాంప్ నుంచి పాట విడుదల

యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా



చిత్రం కే రాంప్. హాస్య మూవీస్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను రాజేశ్ దండా నిర్మిస్తుండగా.. జైన్స్ నాని దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. మలయాళ బ్యూటీ 'యుక్తి తరేజా' ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకి చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ ఓనం పాటను విడుదల చేశారు మేకర్స్. 'ఇన్‌స్టా ఆపేశాను.. ట్విటర్ మానేశాను..' సోషల్ మీడియా నేపథ్యంలో సాగిన ఈ పాట ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## ఆంధ్ర ప్రీమియర్ లీగ్ కు అత్యంత ప్రాధాన్యత!

ప్రతిష్టాత్మక ఆంధ్ర ప్రీమియర్ లీగ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఇది నాలుగో సీజన్ కావడం విశేషం. భాతర క్రికెటర్లు నితీశ్ కుమార్ రెడ్డి, హనుమ విహారి, కేఎస్ భరత్, ఐపీఎల్ స్టార్ షేక్ రషీద్ వంటి ఆటగాళ్లు పాల్గొంటుండటంతో ఈసారి లీగ్ పై అందరి ఫోకస్ నెలకొంది. డిఫెండింగ్ చాంపియన్ గా వైజాగ్ వారియర్స్ డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. గతేడాది జరిగిన ఫైనల్లో ఉత్తరాంధ్ర లయన్స్ పై 87 పరుగులతో విజయం సాధించి, వారియర్స్ కప్పును ఎగురేసుకుపోయింది. ఈసారి లీగ్ లో చాలా మార్పులు జరిగాయి. మొత్తం ఏడు జట్లు ఈ టోర్నీలో తమ లక్కును పరీక్షించుకుంటున్నాయి. అవి, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, తుంగభద్ర వారియర్స్, విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, సింహాంద్రి వైజాగ్ లయన్స్.ఈ టోర్నీలో మొత్తం 25 మ్యాచులు జరుగనున్నాయి. ఒక్కో జట్టు మరో టీమ్ తో ఏడేసి మ్యాచ్ లు ఆడనుంది. ఆగస్టు 8 నుంచి 25 వరకు మొత్తం 17 రోజుల పాటు ఈ టోర్నీ జరుగుతుంది.

# గిల్ కొన్నిసార్లు అగ్రెసివ్ అయ్యాడు

### ఇంగ్లాండ్ సిరీస్‌లో గీత దాటాడు

### టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్



రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైరైన తర్వాత టీమ్‌ఇండియా మేనేజ్?మెంట్ 25ఏళ్ల యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్?కు కెప్టెన్సీ పగ్గాలు అందించింది. అతడి నాయకత్వంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన భారత్ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్?ల చెస్టు సిరీస్?ను 2-2తో సమం చేసుకొని పర్యటనను ఘనంగా ముగించుకుంది. ఈ పర్యటనలో గిల్ బ్యాటింగ్?తోపాటు కెప్టెన్సీలోనూ ఆకట్టుకున్నాడు. సంప్రదాయ టెస్టు ఫార్మాట్?లో జట్టును అగ్రెసివ్?గా ముందుకు నడిపించాడు. పలుమార్లు తనను రెచ్చగొట్టిన ప్రత్యర్థులకు అదే రీతిలో జవాబిస్తూ, తాను ఏం తక్కువ కాదని గట్టి రిప్లై ఇచ్చాడు. అలాగే కీలక ఆటగాళ్లు గాయాల పాలైనా, అందుబాటులో ఉన్న ప్లేయర్లతో జట్టను సమర్థంగా నడింపిచి కెప్టెన్సీలోనూ మాజీల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సిరీస్?లో కామెంటేటర్?గా వ్యవహరించిన టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ కూడా శుభ్?మన్ కెప్టెన్సీని మెచ్చుకున్నాడు. కానీ, కొన్నిసార్లు గిల్ తన దూకుడుతో గీత దాటాడని అన్నాడు. "గిల్ కొన్నిసార్లు అగ్రెసివ్ అయ్యాడు. అప్పుడప్పుడు అతడు హద్దు మీరాడు కూడా. అయితే ఈ విధానాన్ని గిల్ కొంతవరకు మార్చుకుంటాడేమో. కానీ, పూర్తిగా మారడు. ముఖ్యంగా కెప్టెన్?గా గిల్ ఇంగ్లీష్ మీడియాను హ్యాండిల్ చేసిన విధానం అద్భుతం. చాలా బాగా మాట్లాడాడు" అని కార్తిక్ అన్నాడు.అలాగే ఈ సిరీస్?కు వచ్చేనాటికి గిల్ టెస్టు యావరేజ్ 30ల్లోనే ఉంది. దీంతో జట్టులో అతడి స్థానంపైనా విమర్శలు వచ్చాయి. కానీ ఇంగ్లాండ్ పర్యటన?లో శుభ్?మన్ గిల్? టాప్ స్కోరర్?గా నిలిచాడు. 10 ఇన్నింగ్స్?ల్లో 75.40 యావరేజ్?తో 754 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అయితే ఈ పర్యటనకు అతడు బాగా ప్రిపేరయ్యే వచ్చాడని కార్తిక్ అన్నాడు. "ఈ సిరీస్ ప్రారంభం కాకముందు, ప్రెస్?మీట్?లో గిల్ చెప్పిన మాట గుర్తుందా? ఈ సిరీస్?లో ఇరుజట్లలో తానే టాప్ స్కోరర్?గా ఉండాలని ఆశించాడు. అంటే ఎంత కాన్ఫిడెంట్? ఉండాలి అలా చెప్పడానికి. అందుకే ఈ సిరీస్?కు అకడు ముందే బాగా ప్రిపేరై వచ్చాడు. తన బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపర్చుకున్నాడు. తనకు ఎదురుగా వచ్చే బంతికి ఎలా కౌంటర్ ఇవ్వాలో నేర్చుకున్నాడు" అని కార్తిక్ వ్యాఖ్యానించాడు. ఈ పర్యటనలో ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన టెస్టులో గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లోనూ అత్యుత్తమంగా బ్యాటింగ్ చేశాడు. తొలి ఇన్నింగ్స్?లో ఏకంగా డబుల్ సెంచరీ (269 పరుగులు) భారీ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి స్కోర్ అందించాడు. అలాగే రెండో ఇన్నింగ్స్?లోనూ సెంచరీ (161 పరుగులు) చేసి రాణించాడు. ఈ మ్యాచ్?లో గిల్ ఇన్నింగ్స్?కు డీకే ఫిదా అయ్యాడట. పరుగులు చేయాలన్న ఆకలి, దృఢ సంకల్పం గిల్?లో ఉన్నట్లు దినేశ్?కు కనిపించాయట. కాగా, ఈ టెస్టులో భారత్ 336 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. 2025-27 వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్? పాయింట్ల పట్టికలో భారత్ ప్రస్తుతం 28 పాయింట్లు, 46.67 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో ఉంది. ప్రస్తుత సైకిల్?లో భారత్ ఇప్పటివరకు 5 మ్యాచ్?లు ఆడగా అందులో 2 విజయాలు, 2 ఓటములు ఉన్నాయి. మరో టెస్టు డ్రా చేసుకుంది. 100 శాతం పర్సెంటేజీతో ఆస్ట్రేలియా టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 పాయింట్ పర్సెంటేజీతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది.

# భారత క్రికెటర్ల రక్షా బంధన్ సెలబ్రేషన్స్

దేశ వ్యాప్తంగా నేడు (ఆగస్టు 9న) సోదర సోదరీమణుల పండుగ రక్షాబంధన్ జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు తమ సోదరీమణులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. క్రికెటర్లు తమ రక్షాబంధన్ వేడుకల ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫ్యాన్స్ తమ అభిమాన క్రికెటర్ల రాఖీ వేడుకల ఫొటోలు, వీడియో పోస్టులు లైక్స్, కామెంట్ చేస్తున్నారు. వీరేంద్ర సెహ్వాగ్, సురేష్ రైనా, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, రింకు సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, రిషబ్ పంత్, రవి బిష్ణోయ్, అర్జున్ టెండూల్కర్ సహా చాలా మంది క్రికెటర్లు ఘనంగా జరుపుకున్నారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా అక్కాచెల్లెళ్లు తన సోదరుడికి రాఖీ కడుతారు. తన సోదరికి అన్ని విధాలా మద్దతు ఇస్తానని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని వాగ్దానం చేస్తాడు. అలాగే, సోదరుడు తన సోదరికి తమకు తోచిన బహుమతి ఇస్తాడు. తన సోదరుడు ఎన్నో విజయాలు సాధించాలని, అతడు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని సోదరి ఆకాంక్షిస్తుంది.




# ఐపీఎల్ గడప తొక్కాలని ఏపీఎల్ ప్లేయర్లు తహతహ

తెలుగు గడ్డపై టీ20 ఫీవర్ ప్రారంభమైంది. ప్రతిష్టాత్మక ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో ఎడిషన్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. అయితే ఈ సీజన్ పై క్రికెట్ ప్రేమికులే కాకుండా ఐపీఎల్ జట్ల స్కౌట్ల బాధ్యులు కూడా దృష్టి సారించారు. గత మూడు ఎడిషన్ల నుంచి బాగా ఆడిన కొంతమంది క్రికెటర్లు ఇప్పటికే ఐపీఎల్ కు ఎంపికయ్యారు. గతేడాది వేలంలో సత్యనారాయణ రాజును ముంబై ఇండియన్స్ కొనుగోలు చేయగా, పైలా అవినాశ్ ను పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. దీంతో ఈసారి సీజన్ లోనూ సత్తా చాటి, ఐపీఎల్ గడప తొక్కాలని ఏపీఎల్ ప్లేయర్లు తహతహ లాడుతున్నారు. ఈసారి ఐపీఎల్ స్కౌట్ల బృందాలు గమనించే వారిలో కింది ముగ్గురు పేసర్లు ఉంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్తా చాటితే ఐపీఎల్ బెర్త్ దక్కించుకునే అవకాశముంది. భీమవరం బుల్స్ కు ప్రాతినిథ్యం వహించే హరి శంకర్ రెడ్డిపై చాలా ఎక్కువ ఫోకస్ ఉంది. రైట్ ఆర్మ్ పేసరైన ఈ ప్లేయర్ గత మూడు సీజన్ల నుంచి నిలకడగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 17 గేమ్ లు ఆడిన ఈ ప్లేయర్.. 25 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతని బౌలింగ్ స్ట్రైక్ రేట్ కేవలం 14.9 కావడం విశేషం. ఆరంభంలోనే వికెట్లు తీయగల సామర్థ్యం హరి సొంతం. యార్కర్లు, లెగ్ కట్టర్లు, బ్యాక్ ఆఫ్ హేండ్ బంతులతో బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలడు. గతంలో 2021లో సీఎస్కే బృందంలో తను ఉన్నా, అంతగా అవకాశం రాలేదు. అయితే ఈసారి సత్తా చాటి మరోసారి ఐపీఎల్ గడప తొక్కాలని భావిస్తున్నాడు. సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు తరపున ప్రాతినిథ్యం వహించే యెద్దల రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. గతేడాది సీజన్ లో తను సూపర్ గా రాణించాడు. ఐదు గేమ్ ల్లోనే 9 వికెట్లు తీశాడు తన స్ట్రైక్ రేట్ 10.2 కావడం విశేషం. ఆట వివిధ దశల్లో భాగస్వామ్యాలు ఏర్పడకుండా, వికెట్లను తీయడం అతని ప్రతిభకు నిదర్శనం. 26 ఏళ్ల ఈ పేసర్.. ఈ సీజన్ లో సత్తా చాటి ఐపీఎల్ కాంట్రాక్టు గెలుచుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. అమరావతి రాయల్స్ తరపున ఆడుతున్న గవ్వల మల్లికార్జున గత సీజన్ లో తన స్పిన్ మంత్రంతో ఆకట్టుకున్నాడు. 21 ఏళ్ల ఈ స్పిన్నర్ గత సీజన్ లో 8 వికెట్లు తీశాడు. అది కూడా 6.5 ఎకానమీ రేటుతో కావడం విశేషం. మిడిలోవర్లలో తన బౌలింగ్ లో బ్యాటర్లను చికాకు పెడుతూ, భాగస్వామ్యాలను విడదీస్తాడు. ట్రెడిషనల్ స్పిన్నర్ అయిన మల్లికార్జున ఈ సీజన్ లో సత్తా చాటి ఐపీఎల్ గడప తొక్కాలని భావిస్తున్నాడు.

# ట్రావిస్ హెడ్ మా జట్టుకు ఓపెనర్‌గా ఉంటాడు

### ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్

టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభం కావడానికి సుమారు ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ ఆస్ట్రేలియా జట్టు ఇప్పటి నుంచే తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్ ఒక కీలకమైన ప్రకటన చేశారు. రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా తరఫున ఓపెనర్‌గా ఎవరు బరిలోకి దిగుతారనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత డేవిడ్ వార్నర్ రిటైర్ కావడంతో అతని స్థానంలో ఓపెనింగ్ బ్యాటర్‌గా ఎవరు వస్తారని విషయంపై చాలా చర్చ జరిగింది. డేవిడ్ వార్నర్ స్థానంలో మాథ్యూ షార్ట్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, జేక్ ఫ్రేజర్ వంటి ఆటగాళ్లను ప్రయత్నించినా, ఎవరూ కూడా డేవిడ్ వార్నర్ స్థాయిలో ప్రభావం చూపలేకపోయారు. ఈ నేపథ్యంలో మిచెల్ మార్ష్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ప్రపంచ కప్‌లో



ట్రావిస్ హెడ్ మా జట్టుకు ఓపెనర్‌గా ఉంటాడని స్పష్టం చేశారు. "మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం, మా మధ్య మంచి అవగాహన ఉంది. కాబట్టి, మా ఓపెనింగ్ కాంబినేషన్ అతనితోనే మొదలవుతుంది" అని ఆయన తెలిపారు.మిచెల్ మార్ష్ ఇటీవల వెస్టిండీస్ జట్టుపై కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించిన టిమ్ డేవిడ్ గురించి కూడా మాట్లాడారు. "టిమ్ డేవిడ్ బ్యాటింగ్ గురించి మేము చర్చించుకున్నాం. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో అతను రెగ్యులర్‌గా ముందే బ్యాటింగ్‌కు వచ్చాడు. మిచెల్ మార్ష్ ఎంత ఎక్కువ బంతులు ఎదుర్కొంటే, అంత ఎక్కువ మ్యాచ్‌లలో మనల్ని గెలిపిస్తాడని ఆశిస్తున్నాను" అని మిచెల్ మార్ష్ పేర్కొన్నారు.ఆస్ట్రేలియా జట్టు ఆగస్టు 10 నుండి దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం లభించింది.

టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్టు:
మిచెల్ మార్ష్(కెప్టెన్), సీన్ అబాట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, కామెరూన్ గ్రీన్, జోష్ హాజెల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాట్ కుహ్నేమాన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609